Truth of News
RNI NO : APTEL/25/A0239
సూర్య వాస్తవం
http://www.suryavastavam.in
చీఫ్ ఎడిటర్ : మొఘల్ ఇర్షాద్ బేగ్




IRS PUBLICATIONS
irspublications12@gmail.com

సంపుటి: 01 | చిత్తూరు | సంచిక : 114 | సోమవారం 29 సెప్టెంబర్ 2025 | పేజీలు : 08 | వెల రూ.6.50

Circulated from Hyderabad, Vishakapatnam, Rajahmundry, Vijayawada, Guntur, Nellore, Tirupati, Anantapuram, kadapa, kurnool, Warangal, Karimnagar, Nalgonda, Chennai, Bengalore, Mumbai, New Delhi

# గరుడోత్సాహం

తిరుమలకు పోటెత్తిన భక్తజనం



- మిగతా 2లో..

## ప్రభుత్వరంగ బలోపేతం ద్వారానే విద్యాభివృద్ధి

**ఎస్ఎఫ్ఐ అఖిల భారత సహాయ కార్యదర్శి ఐసి ఘోష్**



**అమరావతి-సూర్య వాస్తవం, సెప్టెంబర్ 28:** ప్రభుత్వ రంగం బలోపేతం ద్వారానే విద్యాభివృద్ధి సాధ్యమవుతుందని ఎస్ఎఫ్ఐ అఖిల భారత సహాయ కార్యదర్శి, జేఎన్‌యూ విద్యార్థి సంఘం పూర్వ అధ్యక్షురాలు ఐసిఘోష్ అన్నారు. విజయవాడ బాలోత్సవ భవన్‌లో ఆదివారం ఆమె మీడియాతో మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం నూతన జాతీయ విద్యావిధానం ద్వారా ప్రభుత్వ విద్యాసంస్థలను బలహీనపరుస్తోందని చెప్పారు. ఎస్ఎఫ్ఐతో పాటు మేధావులు, విద్యావేత్తలు కూడా కేంద్ర ప్రభుత్వం ప్రతిపాదించిన నూతన జాతీయ విద్యావిధానం ప్రమాదకరమైనదని హెచ్చరించారని, అయినా, కేంద్రం పట్టించుకోలేదని చెప్పారు. విద్య ప్రయివేటీకరణ, కార్పొరేటీకరణ, కాషాయీకరణ వైపుగా అడుగులు వేశారన్నారు. రాష్ట్రంలో నూతన జాతీయ విద్యావిధానం అమలు చేయడం ద్వారా గత నాలుగేండ్ల కాలంలో సుమారు 6వేల పాఠశాలలు ఉనికి ప్రశ్నార్థకంగా మారిందన్నారు. నాలుగేండ్ల విధానం కారణంగా డిగ్రీలో చేరే విద్యార్థుల సంఖ్య తగ్గిందన్నారు.

- మిగతా 2లో..

సూర్య వాస్తవం దినపత్రికలోని మరిన్ని వార్తల కోసం సంప్రదించండి

# భూములు గుంజుకోం..

# రైతులను మెప్పిస్తాం

- అవకాశం ఇస్తే ఫ్యూచర్ సిటీని న్యూయార్క్‌కు దీటుగా తీర్చిదిద్దుతా
- డిసెంబర్‌లో యంగ్ ఇండియా స్కిల్ డెవలప్‌మెంట్ భవనం ప్రారంభం
- ఇక ఫ్యూచర్‌సిటీ నుంచే పాలన
- భాగ్యనగరం నుంచి బందర్‌పోర్ట్‌కు గ్రీన్‌ఫీల్డ్ రహదారి
- చెన్నై, బెంగళూరు నగరాలకు బుల్లెట్ రైళ్లు
- సింగరేణి కార్పొరేషన్ భవనాలకు పదెకరాలు కేటాయింపు
- 2026 డిసెంబర్‌లోగా పూర్తి చేయాలి
- భారత్ ఫ్యూచర్ సిటీ మీర్‌ఖాన్‌పేటలో ఎఫ్‌సీడీఏ భవనాలు, గ్రీన్‌ఫీల్డ్ రోడ్డు
- శంకుస్థాపనలో సీఎం రేవంత్‌రెడ్డి




**రంగారెడ్డి-సూర్య వాస్తవం, సెప్టెంబర్ 28:** "రైతుల నుంచి అప్పనంగా భూములు లాక్కోం.. రైతులను ఒప్పించి, మెప్పించి ముందుకు వెళ్తాం. మీ తాతల ఆస్తులు గుంజుకునే ఆలోచన నాకు లేదు. భూమి విలువ ఏంటో, రైతు బాధలు ఏంటో అర్థం చేసుకునే వాడిని నేను. బాధితులకు పూర్తిగా న్యాయం చేసిన తర్వాతే భూములు తీసుకుంటాం' అని సీఎం రేవంత్‌రెడ్డి రైతులకు హామీ ఇచ్చారు. డిసెంబర్‌లో యంగ్ ఇండియా స్కిల్ డెవలప్‌మెంట్ సెంటర్ ప్రారంభించుకోబోతున్నామని, ఫ్యూచర్‌సిటీ అభివృద్ధి పనులను ఇక్కడి నుంచే సమీక్షించబోతున్నామని తెలిపారు.

- మిగతా 2లో..

## నా గుండె పగిలింది

**- కరూర్ ఘటనపై విజయ్**



**హైదరాబాద్-సూర్య వాస్తవం, సెప్టెంబర్ 28:** తమిళనాడులో తీవ్ర విషాదం చోటుచేసుకుంది. ప్రముఖ నటుడు, తమిళగ వెట్రి కళగం (టీవీకే) అధినేత విజయ్ నిర్వహించిన ప్రచార సభలో జరిగిన తొక్కిసలాటలో 39 మంది ప్రాణాలు కోల్పోయారు. మరో 60 మందికి పైగా తీవ్ర గాయాలపాలయ్యారు. ఈ దుర్ఘటన శనివారం సాయంత్రం కరూర్ పట్టణంలో జరిగింది.

- మిగతా 2లో..

## ఛత్తీస్‌గఢ్‌లో ఎన్‌కౌంటర్

- ముగ్గురు మావోయిస్టులు మృతి
- ఆయుధాలు స్వాధీనం చేసుకున్న అధికారులు



**ఛత్తీస్‌గఢ్ -సూర్య వాస్తవం, సెప్టెంబర్ 28:** ఛత్తీస్‌గఢ్ అడవులు మరోసారి కాల్పుల మోతతో దద్దరిల్లాయి. కాంకేర్ జిల్లాలో ఎన్‌కౌంటర్ చోటు చేసుకున్నది. భద్రతా బలగాలు, మావోయిస్టులకు మధ్య కాల్పులు చోటు చేసుకున్నాయి. ఈ కాల్పుల్లో ముగ్గురు మావోయిస్టులు ప్రాణాలు కోల్పోయారు.

- మిగతా 2లో..

సూర్య వాస్తవం
Truth of News
http://www.suryavastavam.in



# ఛత్తీస్‌గఢ్‌లో ఎన్‌కౌంటర్

(మొదటి పేజీ తరువాయి)

కాంకేర్, గరియాబంద్ జిల్లాల సరిహద్దులోని రావాస్ అటవీ ప్రాంతంలో మావోయిస్టులు ఉన్నారన్న సమాచారం భద్రతా బలగాలకు అందింది. దీంతో డిస్ట్రిక్ట్ రిజర్వ్ గార్డ్(డీఆర్‌జీ) బలగాలు ఆ ప్రాంతానికి తరలాయి. అనంతరం భద్రతా బలగాలు, మావోయి స్టుల మధ్య కాల్పులు జరిగాయి. ఉదయం నుంచి ఇరువైపుల నుంచి ఎదురుకా ల్పులు కొనసాగినట్టు జిల్లా ఎస్పీ తెలిపారు. ఈ ఎన్‌కౌంటర్‌లో ప్రాణాలు కోల్పోయిన ముగ్గురు మావోయిస్టులకు సంబంధిం చిన వివరాలపై ఇంకా స్పష్టత రావాల్సిఉన్నది. మతుల్లో మావోయిస్టుల ఏరియా కమిటీ సభ్యులు కూడా ఉన్నట్టు గుర్తించామని అధికారులు తెలిపారు. ఘటనా ప్రాంతం నుంచి ఆయుధాలు స్వాధీనం చేసుకున్నట్టు చెప్పారు. ప్రస్తుతం మృతి చెందినవారితో కలుపుకొని.. ఈ ఏడాది ఛత్తీస్‌గఢ్‌లో జరిగిన వేర్వేరు ఎన్‌కౌంటర్లలో 252మంది మావోయిస్టులు చనిపోయారని అధికారులు తెలిపారు. దేశం లో మావోయిస్టులను అంతం చేయాలన్న లక్ష్యంతో కేంద్రంలోని మోడీ సర్కారు పని చేస్తు న్నది. వచ్చే ఏడాది మార్చినాటికి దేశంలో మావోయిస్టులు లేకుండా చేయాలన్నదే తమ టార్గెట్ అని కేంద్ర హెూం మంత్రి అమిత్ షా ఇప్పటికే ప్రకటించారు. ఇందులో భాగంగా మావోయిస్టుల ఏరివేతను ఉధృతం చేశారు. ఇందులో భాగంగా 'ఆపరేషన్ కగార్' పేరుతో భద్రతా బలగాలు వరుస ఎన్‌కౌంటర్లు జరుపుతున్నాయి. ఇందులో పలు వురు మావోయిస్టులు ప్రాణాలు కోల్పోతున్నారు. మావోయిస్టులు చర్చలకు సిద్ధంగా ఉన్నా.. కేంద్రం మాత్రం అవేమీ పట్టించుకోకుండా ముందుకెళ్తున్నది. మోడీ సర్కారు తీరుపై ఇప్పటికే పలువురు మేధావులు, సామాజికవేత్తల నుంచి తీవ్ర వ్యతిరేకత ఎదురైంది.

# ప్రభుత్వరంగ బలోపేతం ద్వారానే విద్యాభివృద్ధి

(మొదటి పేజీ తరువాయి)

ప్రభుత్వ యూనివర్శిటీలకు నిధులు కేటాయించకుండా ప్రయివేట్, డీమ్డ్ యూనివర్శిటీలకు ప్రోత్సాహకాలు ఇస్తున్నారని ఐసిఘోష్ పేర్కొన్నారు. ఇదే క్రమంలో కూటమి ప్రభుత్వం 10మెడికల్ కాలేజీలను పీపీపీ మోడ్‌లో ప్రయివేట్ వాళ్లకు అప్పజెప్పడాన్ని ఖండిస్తున్నట్టు తెలిపారు. ఆయా కళాశాలలు ప్రయివేట్‌పరమైతే వైద్య విద్య పేద విద్యార్థులకు అందని ద్రాక్షగా మిగిలిపోవడమే కాకుండా పేద ప్రజలకు వైద్యం భారంగా మారుతుందని ఆమె ఆందోళన వ్యక్తం చేశారు. ఎస్ఎఫ్ఐ రాష్ట్ర అధ్యక్ష, కార్యదర్శులు రామ్మోహన్, ప్రసన్నకుమార్‌లు మాట్లాడుతూ రాష్ట్రంలో విద్యార్థులు అనేక సమస్యలపై ప్రభుత్వానికి విన్నవించినా ప్రభుత్వం పట్టించుకోవడం లేదన్నారు. విద్యాశాఖ మంత్రి అసెంబ్లీ సాక్షిగా విద్యార్థి సంఘాలు సమస్యలు ఉంటే చర్చలకు రావాలని పిలవడం విడ్డూరంగా ఉందన్నారు. కూటమి ప్రభుత్వం ఏర్పడి 16 నెలలు గడుస్తున్నా నేటికి విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ కనీసం సమస్యలపై పోరాటాలు చేస్తున్న సంఘాలతో మాట్లాడలేదన్నారు. ఆంధ్రయూనివర్శిటీ విద్యార్థి మణికంఠ మరణం యాధృశ్చికంగా జరిగిందికాదని, ప్రభుత్వం, యూనివర్శిటీ అధికారుల వైఫల్యమే కారణమన్నారు. విద్యార్థి సంఘాలు విద్యార్థికి న్యాయం చేయాలని కోరితే రాజకీయాలు అంటగట్టడం సిగ్గు చేటన్నారు. తక్షణమే ఇప్పటికైనా ప్రభుత్వం విద్యార్థులు ఎదుర్కొంటున్న సమస్యల పరిష్కారానికి కృషి చేయాలని కోరారు. రాష్ట్రవ్యాప్తంగా పెండింగ్‌లో ఉన్న ఫీజు రీఎంబర్స్‌మెంట్ రూ.6,400కోట్లు విడుదల చేయాలని డిమాండ్ చేస్తే కేవలం రూ.400కోట్లు రిలీజ్ చేసి చేతులు దులుపుకున్నారని వారు విమర్శించారు. కురుపాం, గుమ్మలక్ష్మీపురం, పాచిపెంట, గార మండలాల్లో చనిపోయిన విద్యార్థినులకు న్యాయం చేయాలని లేని పక్షంలో రాష్ట్రవ్యాప్తంగా ఎస్ఎఫ్ఐ పోరాడుతుందని హెచ్చరించారు. మీడియా సమావేశంలో ఎస్ఎఫ్ఐ రాష్ట్ర సహాయ కార్యదర్శి సిహెచ్ వెంకటేశ్వరరావు, ఎన్‌టీఆర్ జిల్లా అధ్యక్షుడు కుమారస్వామి, జిల్లా ఉపాధ్యక్షురాలు ప్రణీత, షణ్ముఖ్ పాల్గొన్నారు.

# నా గుండె పగిలింది

(మొదటి పేజీ తరువాయి)

ఈ ఘటనపై నటుడు విజయ్ తీవ్ర దిగ్భ్రాంతి, ఆవేదన వ్యక్తం చేశారు. "నా గుండె పగిలిపోయింది. మాటలకు అందని, వర్ణించలేని బాధతో కుమిలిపోతున్నాను. కరూర్ లో ప్రాణాలు కోల్పోయిన నా సోదర సోదరీమణుల కుటుంబాలకు నా ప్రగాఢ సానుభూతి తెలియజేస్తున్నాను. ఆస్పత్రిలో చికిత్స పొందుతున్న వారు త్వరగా కోలుకోవాలని ప్రార్థిస్తున్నాను" అని ఆయన 'ఎక్స్' (ట్విట్టర్) వేదికగా పేర్కొన్నారు.

తమిళనాడు ముఖ్యమంత్రి ఎం.కె. స్టాలిన్ ఈ దుర్ఘటనపై తీవ్ర విచారం వ్యక్తం చేశారు. మృతుల కుటుంబాలకు తక్షణమే రూ. 10 లక్షలు, గాయపడిన వారికి రూ. లక్ష చొప్పున పరిహారం ప్రకటించారు. క్షతగాత్రులకు మెరుగైన వైద్యం అందించాలని అధికారులను ఆదేశించారు. ఘటనకు గల కారణాలను తెలుసుకోవడానికి, భవిష్యత్తులో ఇలాంటివి పునరావృతం కాకుండా ఉండేందుకు తీసుకోవాల్సిన చర్యలపై సిఫార్సులు చేయడానికి న్యాయ విచారణకు ఆదేశించారు. ప్రధాని మోదీ, ఉపరాష్ట్రపతి సి.పి. రాధాకృష్ణన్, కాంగ్రెస్ నేత రాహుల్ గాంధీ సహా పలువురు జాతీయ నాయకులు ఈ విషాదం పట్ల సంతాపం ప్రకటించారు.

# ఏథెన్స్‌లో కమ్యూనిస్టు పార్టీ ఫెస్టివల్‌కు భారీ స్పందన

**- వేలాదిమంది యువత, కార్మికులు హాజరు**



**ఏథెన్స్-సూర్య వాస్తవం, సెప్టెంబర్ 28:** గ్రీస్ కమ్యూనిస్టు పార్టీ నిర్వహించిన ఫెస్టివల్‌కు భారీ స్పందన వచ్చింది. ఏథెన్స్‌లోని ట్రిట్సిస్ పార్కులో నాలుగు రోజులపాటు జరిగిన 51వ గ్రీస్ ఒడిగిటిస్ ఫెస్టివల్ ఆదివారంతో ముగిసింది. దీనిలో వేలాదిమంది యువకులు , కార్మికులు పాల్గొన్నారు. ఫెస్టివల్ ప్రధాన నినాదం " చిన్న నిప్పు రవ్వ పెద్ద అగ్ని జ్వాలగా మారుతుంది " యువతను ఆకట్టుకుంది. ఆ ప్రాంతమంతా సోషలిజంకు సంబంధించిన బ్యానర్లు, నినాదాలతో నిండిపోయింది. కచేరీ వేదికలు, చర్చలు, ప్రదర్శనలు, సంస్కృతిని రాజకీయాలతో, కళను పోరాటంతో కలిపాయి. ఈ ఫెస్టివల్‌కు ప్రపంచవ్యాప్తంగా 35 దేశాలకు చెందిన యువ కమ్యూనిస్ట్, సామ్రాజ్యవాద వ్యతిరేక సంస్థలు హాజరయ్యాయి. ఉక్రెయిన్ , రష్యా, పాలస్తీనా, ఇజ్రాయెల్, టర్కీ, సైప్రస్‌లకు చెందిన యువకులు తమకు హద్దులు తెలియదని చాటిచెప్పారు. క్యూబా, పాలస్తీనా రాయబారులు, అంతర్జాతీయ కార్మిక సంఘాల ప్రతినిధులు, కమ్యూనిస్ట్ మేయర్లు, సాంస్కృతిక వ్యక్తులు ఈ వేడుకలో పాల్గొన్నారు. గ్రీస్ కమ్యూనిస్టు పార్టీ కేంద్ర కమిటి కార్యదర్శి థోడోరిస్ కొట్సాంటిస్ ఈ సందర్భంగా మాట్లాడుతూ పోరాటాల్లో యువత బలాన్ని నొక్కిచెప్పారు. ఈ ఫెస్టివల్ చరిత్రలో కొత్త పేజీలు రాస్తుందన్నారు. గ్రీస్ ప్రభుత్వ కార్మిక వ్యతిరేక బిల్లును ఖండించారు. 13 గంటల బానిసత్వానికి కార్మికులు సిద్దంగాలేరని , 21వ శతాబ్దంలో రోజుకు 7 గంటలు, వారానికి 5 రోజులు, 35 గంటలు, జీతాల పెంపునకు పార్టీ పోరాడుతుందన్నారు. ఇజ్రాయిల్‌కు గ్రీక్ ప్రభుత్వ సహకారాన్ని ఖండిస్తూ, తూర్పు జెరూసలేంను రాజధానిగా కలిగిన 1967 సరిహద్దుల్లో పాలస్తీనా దేశాన్ని వెంటనే గుర్తించాలని డిమాండ్ చేశారు. ఫెస్టివల్ వేదిక నుంచి అక్టోబర్ 1న దేశవ్యాప్త సార్వత్రిక సమ్మెలో పాల్గొనాలని పిలుపునిచ్చారు. కార్మికులు, యువత, విద్యార్థులు, నిరుద్యోగులు పరిశ్రమలను మూసేయాలని, ఆధునిక బానిసత్వానికి వ్యతిరేకంగా తమ గొంతులను వినిపించాలని కోరారు.

# గరుడ సేవలో దేశవ్యాప్త కళల సమ్మేళనం

- భక్తులను మైమరపింపచేసిన 22 రాష్ట్రాల సాంప్రదాయ నృత్యాలు
- దేశ నలుమూలల నుంచి కళాకారుల ప్రతిభావిశిష్ట ప్రదర్శనలు
- వర్షాన్ని లెక్క చేయని భక్తులు
- వాహనసేవతో పాటు నృత్యరూపాలకు మంత్రముగ్ధం



**తిరుమల-సూర్య వాస్తవం, సెప్టెంబర్ 28:** తిరుమలలో ఆదివారం సాయంత్రం జరిగిన గరుడవాహన సేవలో దేశ నలుమూలల నుంచి వచ్చిన కళాకారులు తమ రాష్ట్రాల సాంప్రదాయ- సాంస్కృతిక ప్రత్యేకతలను ప్రతిబింబించే వివిధ నృత్యరూపాలను ప్రదర్శించారు. ఈ ప్రదర్శనలు గరుడవాహన సేవకు మరింత వైభవం చేకూర్చాయి. ఎడతెరిపి లేకుండా కురిసిన వర్షాన్ని లెక్కచేయకుండా భక్తులు వాహనసేవతో పాటు ఈ సాంస్కృతిక నృత్యరూపాలను ఆస్వాదించారు.

ఈ ప్రదర్శనలు హిందూ ధర్మప్రచార పరిషత్, శ్రీ వెంకటేశ్వర సంగీత నృత్య కళాశాల, దాస సాహిత్య ప్రాజెక్టు, అన్నమాచార్య ప్రాజెక్టుల ఆధ్వర్యంలో నిర్వహించారు.

22 రాష్ట్రాల నుండి వచ్చిన 38 బృందాలు, మొత్తం 957 మంది కళాకారులు పాల్గొని తమ తమ సాంప్రదాయ నృత్యరూపాలు ప్రదర్శించారు.

ఎస్వీ సంగీత నృత్య కళాశాల విద్యార్థులు సమర్పించిన శ్రీనివాస కల్యాణం భక్తులను విశేషంగా ఆకట్టుకుంది. రాజస్థాన్- గుమార్, కర్ణాటక- బేధర వేషం, మధ్యప్రదేశ్- బరేడి, శ్రీకాకుళం- టప్పేటగుళ్ళు, విశాఖపట్నం- తిమ్సా, పంజాబ్- భాంగ్రా, జమ్మూ- కాశ్మీర్- డోగ్రీ, తమిళనాడు- కరక్కట్టం, హర్యానా- హర్యానవి, ఛత్తీస్‌గఢ్- పంటినృత్యం, గుజరాత్- టిప్పని సంపెలు, పుదుచ్చేరి, గోవా, హిమాచల్ ప్రదేశ్ జానపద నృత్యాలు గరుడవాహన సేవకు ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి. అదనంగా రాసలీల, కథయట్టం, ఉరియడి, మయూర నృత్యం, నవదుర్గ, యక్షగానం వంటి కళారూపాలు భక్తులను మైమరిపించాయి. ఆంధ్రప్రదేశ్, తెలంగాణ, తమిళనాడు, కర్ణాటక, పుదుచ్చేరి, కేరళతో పాటు ఈసారి మొదటిసారిగా గోవా, హిమాచల్ ప్రదేశ్, మహారాష్ట్ర, గుజరాత్, ఛత్తీస్‌గఢ్, జమ్మూ- కాశ్మీర్, పంజాబ్, హర్యానా, బీహార్, మణిపూర్, మధ్యప్రదేశ్, పశ్చిమబెంగాల్, ఒడిశా, రాజస్థాన్ రాష్ట్రాల కళాకారులు తమ ప్రతిభను ప్రదర్శించి భక్తులకు కళాత్మక మధురానుభూతిని కలిగించారు.






## వైభవంగా శ్రీవారి గరుడసేవ

తిరుమల శ్రీ వేంకటేశ్వరస్వామివారి బ్రహ్మోత్సవాల్లో ఐదో రోజైన ఆదివారం రాత్రి శ్రీ మలయప్పస్వామివారు తనకు ఎంతో ప్రీతిపాత్రమైన గరుడ వాహనంపై లక్ష్మీకాసుల మాల ధరించి భక్తులకు అభయమిచ్చారు.

సాయంత్రం 6 గంటల పైన గరుడసేవ ప్రారంభమైంది. వాహనం ముందు గజరాజులు నడుస్తుండగా, భక్తజన బృందాలు భజనలు, కోలాటాలు, జీయ్యంగార్ల ఘోష్టితో స్వామివారిని కీర్తిస్తుండగా, మంగళవాయిద్యాల నడుమ స్వామివారి వాహనసేవ కోలాహలంగా జరిగింది. వర్షాన్ని సైతం లెక్కచేయకుండా, భక్తులు ఎంతో భక్తిశ్రద్ధలతో శ్రీ మలయప్ప స్వామిని గరుడుని పై తిలకించి భక్తిపారవస్యంలో పులకించారు. అడుగడుగునా కర్పూరహారతులు సమర్పించుకున్నారు.

**గరుడ వాహనం -సర్వపాప ప్రాయశ్చిత్తం**

పౌరాణిక నేపథ్యంలో 108 వైష్ణవ దివ్యదేశాలలోనూ గరుడసేవ అత్యంత ప్రాముఖ్యతను సంతరించుకుంది. గరుడవాహనం ద్వారా స్వామివారు దాసానుదాస ప్రపత్తికి తాను దాసుడని తెలియజెబుతారు. అంతేగాక జ్ఞానవైరాగ్య ప్రాప్తికోరే మానవులు జ్ఞానవైరాగ్య రూపాలైన రెక్కలతో విహరించే భగదధిష్టుతుడైన గరుడుని దర్శిస్తే సర్వపాపాలు తొలగుతాయని భక్తకోటికి తెలియజెబుతున్నాడు.

వాహనసేవలో తిరుమల శ్రీశ్రీశ్రీ పెద్దజీయర్‌స్వామి, తిరుమల శ్రీశ్రీశ్రీ చిన్నజీయర్‌స్వామి, టీటీడీ ఛైర్మన్ బీఆర్ నాయుడు, ఈవో అనిల్ కుమార్ సింఘాల్, పలువురు బోర్డు సభ్యులు, జెఈవో వీరబ్రహ్మం, సివిఎస్వో మురళి కృష్ణ, ఇతర అధికారులు పాల్గొన్నారు.

# ట్రంప్ సుంకాలపై బ్రిక్స్ ఆందోళన

**న్యూయార్క్-సూర్య వాస్తవం, సెప్టెంబర్ 28:** వాణిజ్య భాగస్వామ్య దేశాలకు వ్యతిరేకంగా అమెరికా అధ్యక్షుడు డోనాల్డ్ ట్రంప్ విధించిన సుంకాలపై బ్రిక్స్ దేశాలు ఆందోళన వ్యక్తం చేశాయి. గాజాలో ఇజ్రాయిల్ జరుపుతున్న దాడులను కూడా అవి గర్హించాయి. బ్రిక్స్‌తో పాటు భారత్-బ్రెజిల్-దక్షిణాఫ్రికాతో కూడిన ఐబీఎస్ఏ ఈ మేరకు ఓ సంయుక్త ప్రకటన విడుదల చేశాయి. పశ్చిమాసియాలో పెరుగుతున్న అస్థిరతపై ఆందోళన వ్యక్తం చేశాయి. ఏప్రిల్ 22న పహల్గాంలో జరిగిన ఉగ్రదాడిని ఐబీఎస్ఏ తీవ్రంగా ఖండించింది. ఉక్రెయిన్ ఘర్షణను ప్రస్తావిస్తూ ఉద్రిక్తతలను నివారించాలని, శాంతిని స్థాపించాలని కోరాయి. అయితే బ్రిక్స్ తన తుది ప్రకటనలో ఉక్రెయిన్ ప్రస్తావన తీసుకురాకపోవడం గమనార్హం. న్యూయార్క్‌లో జరుగుతున్న ఐక్యరాజ్యసమితి సర్వసభ్య సమావేశం




సందర్భంగా బ్రిక్స్ సభ్య దేశాల విదేశాంగ మంత్రులు భేటీ అయ్యారు. ఈ సమావేశంలో భారత విదేశాంగ మంత్రి జైశంకర్ ప్రసంగిస్తూ ప్రపంచంలో బహుపాక్షిక వాణిజ్య వ్యవస్థను పరిరక్షించాల్సిన అవసరం ఉన్నదని సభ్య దేశాలకు సూచించారు.

నిర్మాణాత్మక మార్పుకు గొంతుకగా నిలవాలని కోరారు. ఏకపక్షవాదం, ఆర్థిక జాతీయతావాదం కారణంగా ఎదురయ్యే ప్రమాదాలపై హెచ్చరికలు చేశారు. 'పెరుగుతున్న రక్షణ వాదం, సుంకాల అస్థిరత, సుంకేతర అడ్డంకులు వాణిజ్యానికి అడ్డంకిగా మారుతున్నాయి. కాబట్టి బహుపాక్షిక వాణిజ్య వ్యవస్థను బ్రిక్స్ దేశాలు పరిరక్షించాలి' అని జైశంకర్ సామాజిక మాధ్యమం ఎక్స్‌లో తెలిపారు. రష్యా నుంచి చమురును కొనుగోలు చేస్తున్నందుకు పాతిక శాతం టారిఫ్‌ను విధించడం సహా మొత్తంగా భారత వస్తువులపై అమెరికా అధ్యక్షుడు డోనాల్డ్ ట్రంప్ 50 శాతం సుంకాలు విధించిన నేపథ్యంలో జైశంకర్ ఈ వ్యాఖ్యలు చేయడం గమనార్హం.

అల్లకల్లోలంగా ఉన్న ప్రపంచంలో శాంతి పరిరక్షణకు, చర్చలకు, దౌత్యానికి, అంతర్జాతీయ చట్టానికి కట్టుబడి ఉంటామని బ్రిక్స్ సందేశం ఇవ్వాలని జైశంకర్ సూచించారు.

# భూములు గుంజుకోం.. రైతులను మెప్పిస్తాం

(మొదటి పేజీ తరువాయి)

ఆదివారం రంగారెడ్డి జిల్లా కందుకూరు మండలం మీర్‌ఖాన్‌పేట వేదికగా ఎఫ్‌సీడీఏ భవనం సహా రావిర్యాల నుంచి ఆమనగల్ వరకు నిర్మించనున్న రేడియల్ రోడ్లకు డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క, పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్‌బాబు, మంత్రి అడ్లూరి లక్ష్మణ్‌తో కలిసి సీఎం శంకుస్థాపన చేశారు. అనంతరం ఏర్పాటు చేసిన సభలో ఆయన ప్రసంగించారు. 'ఇక సచివాలయంలో కాకుండా 'ఫ్యూచర్‌సిటీ ఆఫీసులో కూర్చొంటా.. నెలకు మూడు సార్లు ఇక్కడే ఉంటా' అని సీఎం తెలిపారు. పెట్టుబడిదారులనే కాదు.. మొత్తం ప్రపంచాన్ని ఇక్కడికే రప్పిస్తానని, ఏ అభివృద్ధి కార్యక్రమమైనా ఇకపై ఇక్కడి నుంచే చేపడుతానని చెప్పారు.

తనతో పాటు ఉపముఖ్యమంత్రి భట్టి కూడా నెలకు నాలుగు సార్లు ఇక్కడికి వచ్చి తన కార్యకలాపాలను కొనసాగిస్తారన్నారు. సింగరే ణి సంస్థ కోసం 10 ఎకరాలు కేటాయించి, 2026 డిసెంబర్‌లోగా ఆఫీసును ప్రారంభించాల్సిందిగా సంబంధిత అధికారులను ఆదేశించారు. విజయ దశమి మనకు విజయాలను చేకూరుస్తోందన్నారు. వాతావరణ శాఖ చెప్పినట్టు నాలుగైదు రోజుల నుంచి విపరీతమైన వర్షాల వల్ల ఎవరూ బయటికి వెళ్లలేదని, కానీ మంచి సంకల్పంతో చేపట్టిన 'నవ్య.. భవ్య.. భారత్ ఫ్యూచర్‌సిటీ' శంకుస్థాపన కోసం ఈ రోజు వర్షం సహకరించిందన్నారు. ఇక్కడ రేవంత్‌రెడ్డికి భూములున్నాయని ఆయన కోసమే నగరం కడుతున్నారంటూ చాలా మంది కుట్రలు, కుతంత్రాలు చేస్తూ ప్రచారం చేస్తున్నారని ఆరోపించారు. భూములుంటే భూమి మీదే ఉంటుందని, రహస్యంగా దాచుకోవడానికి నా దగ్గరేమీ లేదని, దానికి రికార్డులు ఉంటాయని, తన గురించో.. తన సహచర మంత్రుల గురించో ఆలోచన చేయడం లేదని, తామంతా రేపటి తరాల కోసమే ఆలోచన చేస్తున్నామని సీఎం ఉద్ఘాటించారు.

436 ఏండ్ల క్రితం కులీకుతుబ్ షాహీ హైదరాబాద్ నగరానికి పునాదులు వేసినప్పుడు చెరువులు, నదుల్లో ఏ విధంగా చేపల సమూహం ఉండేదో.. అదే విధంగా హైదరాబాద్ విరజిల్లాలని ఆకాంక్షించారు. అలాగే, నిజాం నవాబ్ 226 ఏండ్ల క్రితం సికింద్రాబాద్ ప్రాంతాన్ని అభివృద్ధి చేశారని తెలిపారు. ఆనాడు చంద్రబాబు, వైఎస్సార్ తమకెందుకు అనుకుని ఉంటే..

హైటెక్‌సిటీ, ఔటర్‌రింగ్‌రోడ్డు, శంషాబాద్ ఎయిర్‌పోర్టు వచ్చేవి కాదన్నారు. ఆనాటి నాయకుల ఆలోచన వల్లనే ఫార్మా, ఐటీ రంగంలో ప్రపంచంతో పోటీపడుతున్నామని తెలిపారు. న్యూయార్క్, జపాన్, సింగపూర్, దుబారు తరహాలో ఫ్యూచర్‌సిటీ గురించి గొప్పగా చెప్పుకునేలా తీర్చిదిద్దుతామన్నారు.

తమకు పదేండ్లు అవకాశం ఇస్తే.. న్యూయార్క్‌లో ఉన్నవాళ్లు కూడా ఫ్యూచర్ సిటీ గురించి గొప్పగా చెప్పుకునేలా అభివృద్ధి చేస్తామని స్పష్టంచేశారు. అలాగే, ఫ్యూచర్‌సిటీ నుంచి శ్రీశైలం వరకు 100 మీటర్ల రోడ్డు వేస్తున్నామని అన్నారు. ఇటు ఫ్యూచర్‌సిటీ నుంచి అటు బెంగళూరు వరకు రోడ్డు సహా బుల్లెట్ ట్రైన్ మంజూరు చేయించుకున్నామని తెలిపారు. దక్షిణ భారతదేశంలో పోర్టు లేని రాష్ట్రం తెలంగాణ మాత్రమేనని, ఈ కొరతను తీర్చేందుకు మచిలీపట్నం వరకు రోడ్డు వేస్తున్నామన్నారు. ఫ్యూచర్ సిటీ నుంచి అమరావతి మీదుగా చెన్నై వరకు బుల్లెట్ ట్రైన్‌కు కేంద్రం అనుమతి ఇచ్చిందన్నారు. ఫ్యూచర్‌సిటీలో ఓవర్‌హెడ్ విద్యుత్ లైన్లు కూడా తొలగించి, యూజీ కేబుల్స్ వేయబోతున్నట్టు చెప్పారు.

### విపక్షాల ఉచ్చులో చిక్కొద్దు..

### కోర్టుకెళ్లి నష్టపోవద్దు

'చిన్న చిన్న సమస్యలుంటే పరిష్కరించుకుందాం. కూర్చొని మాట్లాడుకుందాం.. లిబరల్‌గా పరిష్కార మార్గం చూపిస్తా.. అందరికీ న్యాయం చేస్తా, కోర్టు బయట కూర్చొని నష్టాన్ని పూడ్చుకుందాం' అని సీఎం రేవంత్‌రెడ్డి రైతులకు సూచించారు. కోర్టుకెళ్లి అడ్వకేట్లకు ఫీజులు చెల్లించి నష్టపోయే కంటే తానే స్వయంగా రైతులతో కూర్చొని చర్చిస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ప్రభుత్వ సలహాదారులు వేం నరేందర్ రెడ్డి, టీజీఐఐసీ ఛైర్‌పర్సన్ నిర్మలా జంగారెడ్డి, ఎమ్మెల్యేలు మాల్‌రెడ్డి రంగారెడ్డి, యాదయ్య, మాజీ ఎమ్మెల్యే, కాంగ్రెస్ మహేశ్వరం నియోజకవర్గ ఇన్‌చార్జి కిచెన్నగారి లక్ష్మారెడ్డి, చీఫ్ ఇంజినీర్ సత్యనారాయణ, సిటీ డెవలప్‌మెంట్ కమిషనర్ శశాంక్, రంగారెడ్డి జిల్లా కలెక్టర్ నారాయణరెడ్డి నాయకులు, అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## నేడు కలెక్టరేట్‌లో 'ప్రజా సమస్యల పరిష్కార వేదిక'

- మీ కోసం కాల్ సెంటర్ 1100 సేవలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలి : జిల్లా కలెక్టర్ ఓ.ఆనంద్



అనంతపురం కలెక్టరేట్ - సూర్య వాస్తవం, సెప్టెంబర్ 28 : మీ కోసం కాల్ సెంటర్ 1100 సేవలను వినియోగించుకోవాలని జిల్లా కలెక్టర్ ఓ.ఆనంద్ ఒక ప్రకటనలో తెలిపారు. అర్జీదారులు దాఖలు చేసిన తమ అర్జీలు ఇప్పటికీ పరిష్కారం కాకపోయినా, లేదా తమ ఫిర్యాదులకు సంబంధించిన సమాచారం తెలుసుకోవడానికి 1100 నంబర్‌కు కాల్ చేయవచ్చునన్నారు. అర్జీదారులు వారి యొక్క అర్జీలు నమోదు చేసుకోవడానికి Meekosam.ap.gov.in (మీకోసం డాట్ ఏపీ డాట్ జివో వి డాట్ ఇన్) వెబ్సైట్ నందు వారి యొక్క అర్జీలు నమోదు చేసుకోవచ్చున్నారు. ప్రజలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకొని తమ సమస్యలకు పరిష్కారం పొందాలని జిల్లా కలెక్టర్ విజ్ఞప్తి చేశారు.

**నేడు సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమం నిర్వహణ :** ఈనెల 29వ తేదీన సోమవారం అనంతపురం కలెక్టరేట్ లో ప్రజా సమస్యల పరిష్కార వేదిక (పబ్లిక్ గ్రీవెన్స్ రీడ్రెసెల్ సిస్టం, పిజిఆర్ఎస్) కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందని జిల్లా కలెక్టర్ తెలిపారు. ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమాన్ని కలెక్టరేట్లోని రెవెన్యూ భవనంలో ఉదయం 9 గంటల నుంచి మధ్యాహ్నం 1 గంటల వరకు నిర్వహించడం జరుగుతుందని, ఈ కార్యక్రమంలో అన్ని శాఖల జిల్లా అధికారులు పాల్గొంటారని తెలిపారు. ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమంలో తమ వివరాలతో పాటు వారి సమస్యలకు సంబంధించి అర్జీలను అందజేయాలన్నారు. అర్జీదారులు గతంలో ఇచ్చిన అర్జీలకు సంబంధించిన స్లిప్పును తీసుకురావాలని సూచించారు. సమస్య పరిష్కారమైనప్పుడు ఫోన్ కి మెసేజ్ వస్తుందని, అర్జీదారులు వారి ఫోన్ ను చెక్ చేసుకోవాలన్నారు. నోటీసులు, ఎండార్స్మెంట్ ను వాట్సఅప్ లో పంపిస్తున్నామని, ఎండార్స్మెంట్ బై రిజిస్టర్ పోస్ట్ మీరు ఇస్తున్న అడ్రస్ కు పంపిస్తున్నామన్నారు. అర్జీ ఇచ్చేటప్పుడు అడ్రస్ కరెక్ట్ గా పూరించాలన్నారు. రిపీటెడ్ అర్జీదారులు పాత రసీదును తీసుకురావాలన్నారు. జిల్లా ప్రజలు పిజిఆర్ఎస్ కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

## గరుడ సేవ రూపంలో వాసవి మాత దర్శనం





పామిడి, సూర్యవాస్తవం, సెప్టెంబర్ 28: పామిడి పట్టణంలోని శ్రీమత్ వాసవి కన్యకాపరమేశ్వరి దేవి అమ్మవారు ఆదివారం శ్రీవారి గరుడ సేవ రూపంలో భక్తులకు దర్శనం ఇచ్చారు. మధ్యాహ్నం భక్తి పాటలు పడగా, లక్ష్మయ్య భగవద్గీత గానం చేశారు పామిడి ఆర్య వైశ్య సంఘం, మహిళ మండలి వారు విష్ణు సహస్ర నామ పారాయణం చేశారు. అనంతరంరాత్రి బాలలలో "దైవ భక్తి -దేశ భక్తి "పెంపొందించేందుకు విచిత్ర వేష ధారణ పోటీ వాసవి మాతృ మండలి వారు నిర్వహించారు. ఈ కార్యక్రమంను ఆర్య వైశ్య సంఘం అధ్యక్షులు ఉపేంద్ర ఆధ్వర్యంలో చేపట్టారు భక్తాదులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## గంగమ్మ తల్లి వర్షాలు కురిపించు

- ప్రజలందరూ సంతోషంగా ఉండేలా చూడమ్మా



లక్కిరెడ్డిపల్లె, సూర్యవాస్తవం, సెప్టెంబర్ 28: గంగమ్మ తల్లి వర్షాలు కురిపించి ప్రజలందరూ సంతోషంగా ఉండేలా చూడమ్మా అంటూ ఆదివారం శ్రీ శ్రీ అనంతపురం గంగమ్మ దేవతకు లక్కిరెడ్డిపల్లె ఎంపీపీ సుదర్శన్ రెడ్డి, ఎర్రగుంట్ల జడ్పీటీసీ బాలయ్య,మాజీ ఎంపీపీ రెడ్డెయ్య , ఈ వైఎస్సార్సీపీ నాయకులు సాంబశివారెడ్డి లు కోరారు.స్థానిక ఎంపీటీసీ లు, స్థానిక సర్పంచ్ లతో కలిసి అనంతపురం గంగమ్మ దేవతకు పూజలు నిర్వహించారు.ఆలయ అధికారులు వారికి దుస్సాలువాల్లతో సత్కరించారు.వేలాది మంది భక్తులు ఆలయంకు తరలి రావడంతో ఆలయ ప్రాంగణం భక్తులతో కిక్కిరిసింది. అమ్మవారి మొక్కలు ఉన్న భక్తులు తలనీలాలు అర్పించారు.ఈ కార్యక్రమంలో ఉప మండల అధ్యక్షులు సమరసింహ రెడ్డి, సుబ్బరాయుడు, సర్పంచ్ లు వెంకట నారాయణ రెడ్డి, గడ్డం కళ్యాణి ప్రభాకర్ రెడ్డి, రమణయ్య, జనార్ధన రెడ్డి, ఎంపీటీసీ సభ్యులు లక్ష్మీనారాయణ, శంకర్ నాయుడు, జగన్ మోహన్ రెడ్డి,ఉప సర్పంచ్ లు సంజీవ రెడ్డి, రాజా బాబు, మాజీ సర్పంచు రామచంద్రయ్య, వైఎస్సార్సీపీ నాయకులు గోపాల్ రెడ్డి, మల్ రెడ్డి, సభాపతి నాయుడు, లక్ష్మీరెడ్డి, శివమల్లప్ప నాయుడు, లక్ష్మీ రెడ్డి, నాగేంద్ర బాబు, హరి , లక్ష్మీరెడ్డి, డిల్లీ విశ్వనాథ రెడ్డి, మైనార్టీ నాయకులు చాన్ భాష, ఖాదర్ , తదితరులు పాల్గొన్నారు.

# క్రీడలతో మానసికోల్లాసం

### 104,108 ఉద్యోగస్తుల క్రికెట్ టోర్నీ ప్రారంభోత్సవంలో టిడిపి రాయచోటి పట్టణ అధ్యక్షులు బోనమల ఖాదరవల్లి







అన్నమయ్య బ్యూరో, సూర్య వాస్తవం, సెప్టెంబర్ 28: క్రీడలు మానసిక శారీరక ఉల్లాసానికి ముఖ్యపాత్ర పోషిస్తాయని టిడిపి రాయచోటి పట్టణ అధ్యక్షులు బోనమల ఖాదరవల్లి అన్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, ఐటీశాఖ మంత్రి నారా లోకేష్, రవాణా, యువజన క్రీడాశాఖ మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి సారథ్యంలో నిర్వహిస్తున్న 104,108 క్రికెట్ టోర్నీకి ముఖ్య అతిథిగా రాయచోటి పట్టణ టిడిపి అధ్యక్షులు బోనముల ఖాదరవల్లి హాజరయ్యారు. వీరిని అంబులెన్స్ సర్వీసు కు సంబంధించిన వారు ఘనంగా సత్కరించారు. అనంతరం క్రికెట్ టోర్నమెంట్ ని టిడిపి పట్టణ అధ్యక్షులు ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ముఖ్యమంత్రి చంద్రబాబు సారథ్యంలో, నారా లోకేష్ ఆధ్వర్యంలో మంత్రి మండిపల్లి రాంప్రసాద్‌రెడ్డి సూచనల మేరకు పట్టణాలే కాకుండా మారుమూల గ్రామాల్లోని ప్రతి ఒక్క పేద బడుగు బలహీన మైనార్టీ వారి ఆరోగ్యం కూడా ముఖ్యమైనదే అన్నారు. అందుకే వైద్యులను వారి ప్రాంతానికే పంపించి, సమస్యలను గుర్తించడమే కాకుండా ఉచిత మందులను కూడా పంపిణీ చేస్తూ.. ప్రతి ఒక్కరి ఆరోగ్యము మానసిక ఉల్లాసమే దృష్టిలో ఉంచుకొని ఇటువంటి క్రీడలను ప్రారంభించడం సంతోషదాయకమని అన్నారు. దీనికోసం ముందుకొచ్చిన భవ్య సంస్థ వారికి బోనమల ఖాదరవల్లి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో టిడిపి పట్టణ అధ్యక్షులు వనమల ఖాదరవల్లి తో పాటు కడప డీఎం శేష సేన రెడ్డి గారు, అన్నమయ్య జిల్లా డీఎం వేణు గోపాల్, సిబ్బంది పాల్గొన్నారు. ఈకార్యక్రమానికి రీజినల్ మేనేజర్ ఇక్బాల్ హుస్సేన్ ప్రోత్సాహం అందించారు.

## ఆర్పీలకు ఎమ్మెల్యే దగ్గుపాటి దంపతుల దసరా కానుక

### దగ్గుపాటి శ్రీలక్ష్మి చేతుల మీదుగా చీరల పంపిణీ - అర్బన్ నియోజకవర్గంలో 3వేల మంది ఎంటర్ ప్రెన్యూర్లు రావాలన్న ఎమ్మెల్యే





అనంతపురం క్రైం - సూర్య వాస్తవం, సెప్టెంబర్ 28: మహిళా సంఘాలను నడిపించడంలో కీలక పాత్ర పోషిస్తున్న ఆర్పీలకు, తోబుట్టువులుగా భావిస్తూ అనంతపురం అర్బన్ ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ దంపతులు దసరా కానుకగా చీరలు పంపిణీ చేశారు. ఆదివారం అనంతపురంలోని తన క్యాంప్ కార్యాలయంలో పీఎం సూర్యఘర్ కార్యక్రమంపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మెప్మా అధికారులు, అర్బన్ నియోజకవర్గంలోని ఆర్పీలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు. పీఎం సూర్య ఘర్ పథకంకి సంబంధించి అధికారులు వివరించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ మాట్లాడుతూ ప్రతి ఇంట్లో సోలార్ పవర్ ఉండాలన్నదే... ప్రధాని మోదీ, ముఖ్యమంత్రి చంద్రబాబు లక్ష్యమన్నారు. ఈ పథకం కింద ఇంటిపై సోలార్ యూనిట్లు ఏర్పాట్లకు పెద్ద ఎత్తున సబ్సిడీ కూడా ఇస్తున్నట్టు చెప్పారు. వెయ్యి నుంచి 3వేల కిలో వాట్ల సామర్థ్యం ఉన్న వాటిని ఏర్పాటు చేసుకునే వీలుంటుందన్నారు. ఇది గృహ వియోగదారులు ఇంటిపై ఏర్పాటు చేసుకుంటే దాదాపు 15ఏళ్ల వరకు ఉచితంగా విద్యుత్ పొందవచ్చన్నారు. 3కిలో వాట్ల సామర్థ్యం ఉన్నది తీసుకుంటే.. ప్రభుత్వానికి విద్యుత్ అమ్మవచ్చన్నారు. ఈ పథకంపై ఆర్పీలు మహిళా సంఘాల ద్వారా దీనిపై విస్తృతంగా ప్రచారం చేయాలన్నారు. డ్వాక్రా మహిళల గురించి అసెంబ్లీలో సీఎం చంద్రబాబు ప్రత్యేకంగా ప్రస్తావించారన్నారు. ఆర్పీలు, మెప్మా పనితీరు పై ఆయన హర్షం వ్యక్తం చేశారన్నారు. ఎంఎస్ఎంఈ పార్కులను విస్తృతంగా ఏర్పాటు చేస్తున్నామని.. లక్షమంది మహిళా ఎంటర్ ప్రెన్యూర్లు రావాలన్నదే చంద్రబాబు లక్ష్యమన్నారు. అర్బన్ నియోజకవర్గంలో 3వేల మందికి తగ్గకుండా ఎంటర్ ప్రెన్యూర్లు రావాలని.. ఇందుకు అవసరమైన సహకారం తమ వైపు నుంచి ఉంటుందన్నారు. ఈ కార్యక్రమం అనంతరం ఆర్పీలకు ఎమ్మెల్యే దగ్గుపాటి సతీమణి శ్రీలక్ష్మి దసరా కానుకగా చీరలు, పసుపు, కుంకుమ అందజేశారు. ఈ సందర్భంగా ఆర్పీలు ఎమ్మెల్యే దగ్గుపాటి దంపతులకు ప్రత్యేకంగా కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మెప్మా అధికారులు భవాని, కాటమయ్య, అనంతపురం ప్రభుత్వ ఆసుపత్రి అభివృద్ధి కమిటీ సభ్యుడు కోనంకి గంగారామ్, ఏపీఐఐసీ డైరెక్టర్ చల్లా లక్ష్మి ప్రసాద్, నాయి బ్రాహ్మణ కార్పొరేషన్ డైరెక్టర్ కడియాల కొండన్న, తెలుగుయువత జిల్లా ప్రధాన కార్యదర్శి సుధాకర్ యాదవ్, టిడిపి మైనార్టీ సెల్ రాష్ట్ర అధికార ప్రతినిధి ఫిరోజ్ అహ్మద్, తెలుగుమహిళ రాష్ట్ర అధికార ప్రతినిధి సంగా తేజస్విని, కార్పొరేటర్ బాలాంజనేయులు, మాజీ కార్పొరేటర్ రాజారావు, బెస్త సాధికార సమితి రాష్ట్ర నాయకుడు చేపల హరి, బిసిసెల్ నగర అధ్యక్షుడు గోపాల్‌గౌడ్, టిడిపినాయకులు నెట్టెం బాలకృష్ణ, భక్తవత్సలం నాయుడు, బోయపాటి బాలప్ప, కదిరప్ప, ఈడిగ నాగభూషణం, టిడిపినాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## శిల్పారామంలో నృత్య ప్రదర్శనలు




అనంతపురం టౌన్ - సూర్య వాస్తవం, సెప్టెంబర్ 28: అనంతపురం శిల్పారామంలో దసరా పండుగ నవరాత్రుల సందర్భంగా శక్తి శారీ బ్యాగ్స్, డిస్కవర్ అనంతపురం సహకారంతో వారి ఆధ్వర్యంలో సంప్రదాయ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో హైందవి డాన్స్ అకాడమీ నృత్య గురువు రమేష్ వారి బృందం చేత క్లాసికల్ నృత్య ప్రదర్శనలు నిర్వహించారనీ శిల్పారామం పరిపాలనాధికారి శివప్రసాద్ రెడ్డి. పి తెలిపారు. ఈ కార్యక్రమంలో కళాకారులు సాయిరాజ్ తన్మయి, సాయి శృతి, హర్షిని, ధనుష్ శ్రీ ,సహస్ర, నమ్రత, ఐశ్వర్య, ఆరాధ్య ,వేదిక ,హరిత ,సహస్ర, లాస్య ,జ్ఞాన శ్రీ తదితరులు పాల్గొన్నారు.






## మహాచండీదేవి అలంకరణలో రేణుక ఎల్లమ్మ

గోరంట్ల, సూర్య వాస్తవం, సెప్టెంబర్ 28: గోరంట్ల పట్టణంలోని పులేరు రోడ్డులో గల నాగుల బావి పక్కన ఈడిగ గౌడ సంఘం ఆధ్వర్యంలో నూతనంగా నిర్మించిన శ్రీ రేణుక ఎల్లమ్మ దేవి ఆలయంలో దసరా నవరాత్రి ఉత్సవాలలో భాగంగా ఆదివారం 7 వ రోజు శ్రీ మహాచండీదేవి అలంకరణ లో ప్రత్యేకంగా అలంకరించి, ఈడిగ కులస్తులు ఘనంగా ప్రత్యేక పూజలు నిర్వహించారు, ఈ సందర్భంగా ప్రత్యేక పూజలు పాల్గొన్న భక్తులకు తీర్థ ప్రసాదాలను గౌడ సంఘం నాయకులు పంపిణీ చేశారు.

# ఎంత దారుణం

## డ్రైనేజీ నిర్మాణంలోనూ రాజకీయం



**కాలువ ఆక్రమణ నోటీసులు అందరికీ.. పని ఒకరి ఇంటి వద్దనే**

**కనీసం పాప పడిపోయిన కాలువనైనా వెడల్పు చేసి ఉంటే బాగుండేదంటున్న కే రామాపురం ప్రజలు**

అన్నమయ్య బ్యూరో, సూర్య వాస్తవం, సెప్టెంబర్ 28: హనుమాయ జిల్లా రాయచోటి లోని కే రామపురంలో గత కొన్ని రోజుల క్రితం కురిసిన వర్షానికి డ్రైనేజీ కాలువలో విద్యార్థిని పడి మృతి చెందిన విషయం అందరికీ తెలిసిందే ఇందుకు సంబంధించి డ్రైనేజీ కాలువ పనులు ఎట్టకేలకు సంబంధిత మున్సిపల్ అధికారులు ఆదివారం మొదలుపెట్టారు కానీ డ్రైనేజీ కాలువ పూర్తిస్థాయిలో ఆక్రమణదారులందరికీ నోటీసులు అందజేసి కేవలం ఒకచోట పడిపోయిన గోడను మాత్రమే మరమ్మతులు చేపట్టి మిగతా వారి అందరిని వదిలివేయడంతో ఆ సమయంలోనే ప్రాంత ప్రజలంతా పలు విధాలుగా చర్చిస్తున్నారు రాజకీయం ఉంటే ఇలాంటి చోట ఉపయోగించరాదని ప్రాణాలు పోతున్నప్పటికీ కాలవను వెడల్పు చేయకుండా కేవలం ఒకరి ఇంటి వద్ద మాత్రమే పునాది నిర్మించి మిగతా ఇంటివద్దల ఆక్రమించిన కాలువను వదిలి వేయడం వల్ల భవిష్యత్తులో ఎక్కువ నీరు వచ్చినప్పుడు మళ్ళీ ఇలాంటి ప్రమాదాలు చోటుచేసుకునే అవకాశాలు ఉన్నాయని ఇది జిల్లాస్థాయి అధికారులు కూడా గమనించాల్సిన పరిస్థితి ఎంతైనా ఉందని పలువురు ఆరోపిస్తున్నారు. నోటీసుల్లో తమ ఇంటి ముందర ఉన్న డ్రైనేజీ కాలువ పైన ఉన్నటువంటి మొత్తం తొలగించాలని అలా తొలగించని యెడల తాము వచ్చి తొలగించినట్లయితే ఆ రుసుము కూడా తమ వద్దనే వసూలు చేస్తామని ప్రతి ఒక్కరికి ఇచ్చిన నోటీసులు పేర్కొంది అయినప్పటికీ ఆ నోటీసులు పక్కనపెట్టి కేవలం మున్సిపల్ పార్క్ గేటు ఆనుకొని ఉన్న ఇంటి వద్ద మాత్రమే పడిపోయిన పునాదిని



మరమ్మతులు చేయించి వాటిపై మూత వేస్తామని చెప్పడంతో పలువురు ఆరోపిస్తున్నారు ఇప్పటికైనా సంబంధిత జిల్లా అధికారులు చొరవ తీసుకొని బాగా ఆలోచించి ఈ డ్రైనేజీ కాలువను ఒకసారిగా పూర్తిస్థాయిలో మరమ్మత్తులు చేసినట్లయితే భవిష్యత్తులో ఉపయోగపడే అవకాశాలు ఉన్నాయని పలువురు కోరుకుంటున్నారు





## వాసవి మాతను దర్శించుకున్న గుమ్మనూరు ఈశ్వర్



పామిడి, సూర్య వాస్తవం, సెప్టెంబర్ 28: గుంతకల్ శాసనసభ్యులు గుమ్మనూరు జయరాం తనయుడు ఈశ్వర్ పామిడి ఆర్యవైశ్య సంఘం పిలుపుమేరకు వాసవి కన్యాకాపరమేశ్వరి అమ్మవారిని దర్శించుకున్నారు. అర్చకులు వారి కుటుంబ సభ్యుల పేరున అర్చనలు చేశారు. అనంతరం ఈశ్వర్ ను ఆర్య వైశ్య సంఘం వారు ఘనంగా సత్కరించారు. సంఘానికి స్మశాన స్థలం మంజూరు చేయూస్తామని తెలిపారు ఈ కార్యక్రమంలో బొల్లు శ్రీనివాస్ రెడ్డి ముసల్ రెడ్డి జింకల సంజీవ ప్రభాకర్ చౌదరి బొమ్మ మోహన్ టిడిపి నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## హెచ్ఐవీపై అవగాహన కార్యక్రమం




రామకుప్పం, సూర్యవాస్తవం, సెప్టెంబర్ 28: ఆంధ్రప్రదేశ్ హెచ్ఐవి / ఎయిడ్స్ నిర్మూలన మరియు నియంత్రణ మండలి ఆధ్వర్యంలో ఆదివారం రామకుప్పం మండల పరిధిలోని 5 గ్రామాలలో మొబైల్ ఐయిసి ద్వారా వీడియోలు,లఘుచిత్రాలు ప్రదర్శించారు. కోర్ సంస్థ ఆధ్వర్యంలో ఇంటెన్సిఫైడ్ ఐఇసి క్యాంపెయిన్ లో భాగంగా హెచ్ఐవి/ఎయిడ్స్ పై ఈ కార్యక్రమం నిర్వహించారు. హెచ్ఐవి మరియు ఎయిడ్స్ పై సమాచారాన్ని అందించేందుకు మరియు ప్రజల్లో అవగాహన పెంపొందించేందుకు ఎన్ఏసిఓ(నాకో) నేతృత్వంలో ఎనిమిది వారాలపాటు (రెండు నెలలు) "మీకు తెలుసా" అనే కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నారు. రాష్ట్రస్థాయి క్యాంపెయిన్ కోర్ స్వచ్ఛంద సంస్థ ప్రాజెక్ట్ మేనేజరు సుమలత మాట్లాడుతూ హెచ్ఐవి పై రూపొందించబడిన ఎనిమిది 8 రకాల అంశాలపై 8 వారాలపాటు అవగాహన కార్యక్రమాలను నిర్వహించడం జరుగుతుందన్నారు.హెచ్ఐవి ఎయిడ్స్ సుఖ వ్యాధులు పట్ల అవగాహనతో ఎక్కువమంది హెచ్ఐవి రక్త పరీక్షలు చేసుకునేలా ముందుకు రావడం జరుగుతుంది. హెచ్ ఐ వి బాధితుల పట్ల ఉన్న చిన్న చూపు, వివక్షతను హెచ్ఐవి ఎయిడ్స్ యాక్ట్ 2017, టోల్ ఫ్రీ నెంబర్ 1097 మొదలైన వాటిపై అవగాహన కల్పించారు. దీని ద్వారా సమాజంలో వారు ఎదుర్కొనే వివక్షను తగ్గించి వారి జీవిత కాలాన్ని పొడిగించవచ్చని తెలిపారు.హెచ్ ఐవి పట్ల అవగాహన కలిగివుండాలని,ప్రతి ఒక్కరూ పరీక్షలు చేసుకోవాలని తెలియజేశారు.ఈ కార్యక్రమంలో కోర్ ప్రాజెక్ట్ మేనేజర్ సుమలత, హసీన,ప్రవీణ,రమా దేవి, సులోచన,మణి మేఘమాల,ప్రజలు పాల్గొన్నారు.

## మారెమ్మ దేవాలయంలో దేవీ నవరాత్రి ఉత్సవాలు

- **ప్రత్యేక పూజలు, భక్తులకు అన్నదానం**



గోరంట్ల, సూర్య వాస్తవం, సెప్టెంబర్ 28: గోరంట్ల మండలంలోని గుమ్మయ్య గారి పల్లి గ్రామంలో వెలసిన శ్రీ మారెమ్మ అన్నపూర్ణేశ్వరి దేవాలయంలో ప్రతి ఏడాది ఆనవాయితీగానిర్వహిస్తున్న విజయదశమి పండుగ సందర్భంగా దేవీ నవరాత్రి ఉత్సవాలు ఆలయ కమిటీ చైర్మన్ ఆధ్వర్యంలో ప్రత్యేక పూజ కార్యక్రమాలు నిర్వహించారు,ఈ సందర్భంగా ఏడవ రోజు అయిన ఆదివారం మారెమ్మ మాత చండీకాదేవి అలంకరణలో భక్తులకు దర్శనం ఇచ్చారు. ఈ సందర్భంగా గుమ్మ య్యగారిపల్లికి చెందిన ఉత్తప్ప కృష్ణమ్మ మరియు వడ్డేపల్లి కి చెందిన సురేష్, ప్రవళికల ఆధ్వర్యంలో ప్రత్యేక పూజలతో పాటు అన్నదాన కార్యక్రమం నిర్వహించారు.




## వెంటనే బూదిలి బ్రిడ్జి నిర్మాణ పనులు ప్రారంభించండి

**వేగవంతంగా నాణ్యతగా పూర్తి చేయాలి**

**దెబ్బతిన్న బూదిలి బ్రిడ్జిని తనిఖీ చేసిన ఇంజనీర్ ఇన్ చీఫ్ పిఆర్ బాలు నాయక్**



గోరంట్ల, సూర్య వాస్తవం, సెప్టెంబర్ 28: పీఎం జిఎస్ వై రూ.8 కోట్ల 52 లక్షలతో నూతన బ్రిడ్జి నిర్మాణానికి మంజూరైన పొదిలి బ్రిడ్జి నిర్మాణ పనులు ఎందుకు ఆలస్యం చేస్తున్నారని ఇప్పటికే మూడు నెలలు కాలయాపన చేశారని వెంటనే ప్రారంభించాలని పంచాయతీరాజ్ అధికారులతో పాటు కాంట్రాక్టర్ ను అమరావతి ఇంజనీర్ ఇన్ చీఫ్ పిఆర్ అధికారి భుక్కే బాలు నాయక్ అధికారులను ఆదేశించారు,ఈ సందర్భంగా సత్యసాయి జిల్లాలోని గోరంట్ల మండలం బూదిలి బ్రిడ్జి ఇటీవల కురిసిన భారీ వర్షాలకు దెబ్బతినడంతో పిఎంజి ఎస్ వై విధులతో 8 కోట్ల 52 లక్షలు మంజూరు చేయగా రాష్ట్ర బీసీ సంక్షేమ చేనేత జౌళి శాఖ మంత్రి ఎస్ సవితమ్మ ప్రత్యేక పూజలు నిర్వహించి భూమి పూజ కార్యక్రమం నిర్వహించారు. అయితే నిర్మాణ పనులు ప్రారంభించకపోవడంతో ఆయన పరిశీలించి వెంటనే వేగవంతంగా పనులు ప్రారంభించాలని సూచించారు,. ఈ సందర్భంగా పనులు చేయడానికి నదిలో నీళ్లు ప్రవహిస్తున్నాయని చెక్ డాం కొంత తొలగించి పనులు చేస్తామని కాంట్రాక్టర్ కోరడంతో రైతులు వ్యతిరేకించారు. చెక్ డాం వల్ల నీళ్లు నిలబడి మా పంట పొలాలలో వేసిన బోర్లలో నీరు పుష్కలంగా రావడానికి అవకాశం ఉందని భూగర్భ జలాలు అడుగంటి పోకుండా మీరు నిలువ ఉండాల్సిన అవసరం ఉందన్నారు, ఈ కార్యక్రమంలో ఎస్సీ పిఆర్ అనంతపూర్ చిన్న సుబ్బరాయుడు, పుట్టపర్తి డివిజన్ ఈ శంకరయ్య, సబ్ డివిజనల్ పెనుగొండ అధికారి తిరుమలరెడ్డి, కాంట్రాక్టర్ ముడుమల రమణారెడ్డి తదితరులు పాల్గొన్నారు.



## ట్రాఫిక్ సమస్యతో ప్రజలు సతమతం



గుంతకల్లు, సూర్యవాస్తవం, సెప్టెంబర్ 28: పట్టణంలో రోజురోజుకూ ట్రాఫిక్ సమస్య పెరిగిపోతోంది. రోడ్డుకు ఇరువైపులా ఫుడ్ కోర్టులు, తోపుడు బండ్లు సాయంత్రం 5 గంటల నుంచి రాత్రి 10 గంటల వరకు దర్శనమిస్తూ ట్రాఫిక్కుకు పూర్తి అంతరాయం కలిగిస్తున్నారు. ఇటీవల రైల్వే స్టేషన్ రోడ్డులో కొత్తగా షాపింగ్ మాల్ లు రావడంతో మరింత ఇబ్బందికరంగా ఉంది. చుట్టుపక్కల గ్రామాల నుంచి అవసరాల కోసం, ప్రయాణం కోసం ప్రజలు ఈ రోడ్డు గుండా రైల్వే స్టేషన్ కు షాపింగ్ మాల్స్ కు అధికంగా వస్తున్నారు. ఎప్పటి నుంచో ఉన్న ఈ సమస్యకు పరిష్కారం చూపే విషయంలో సంబంధిత అధికారులు పట్టించుకోవడం లేదని పట్టణ ప్రజలు ఆరోపిస్తున్నారు. పట్టణంలో రోడ్డు విస్తీర్ణం చేపట్టాలని ప్రజలు కోరుతున్నారు. గాంధీ చౌక్ నుంచి స్టేషన్ కు వెళ్లే రోడ్డులో ఫుడ్ కోర్టులు, తోపుడు బండ్లు పెట్టుకొని ఉన్నవారి వద్ద బిల్డింగ్ యజమానులు వేలకు వేలు బాడుగల పేరుతో వసూలు చేస్తున్నారు. గవర్నమెంట్ స్థలంలో ప్రైవేటు వ్యక్తులు బాడుగలు వేలకు వేలు తీసుకుంటూ జేబులు నింపుకుంటున్నారు. సంబంధిత అధికారులు పట్టించుకోక పోవడంతో ప్రభుత్వానికి రావాల్సిన ఆదాయం పక్కదారి పడుతోంది. అధికారులు స్పందించి ఆక్రమణలు తొలగించాలని మండల ప్రజలు కోరుతున్నారు.








## మంత్రి నాదెండ్లను కలిసిన ఉయ్యాల ప్రవీణ్

నాయుడుపేట, సూర్యవాస్తవం, సెప్టెంబర్ 28: ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర పౌర సరఫరాల శాఖ మంత్రి, జనసేన పార్టీ పీఏసీ చైర్మన్ శ్రీ నాదెండ్ల మనోహర్‌ను నాయుడుపేట ఏఎంసీ చైర్మన్, సూళ్లూరుపేట నియోజకవర్గ జనసేన పార్టీ ఇంచార్జ్ ఉయ్యాల ప్రవీణ్ మర్యాదపూర్వకంగా కలిశారు. శనివారం తెనాలిలోని మంత్రిగారి క్యాంపు కార్యాలయంలో జరిగిన ఈ సమావేశంలో నెల్లూరు నగర అధ్యక్షుడు దుగ్గిశెట్టి సుజయ్ బాబు, ఆత్మకూరు నియోజకవర్గ ఇంచార్జ్ నలిశెట్టి శ్రీధర్ కూడా పాల్గొన్నారు. ఈ సందర్భంగా సూళ్లూరుపేట నియోజకవర్గంలోని పలు రాజకీయ పరిణామాలు, పార్టీ బలోపేతానికి సంబంధించిన అంశాలపై చర్చలు జరిగాయి. అనంతరం ఉయ్యాల ప్రవీణ్ మంత్రి నాదెండ్ల మనోహర్‌కు దసరా శుభాకాంక్షలు తెలియజేశారు.



# మైనర్ బండి ఎక్కితే.. ఓనర్ కూడా ముద్దాయే!

అన్నమయ్య బ్యూరో, సూర్యవాస్తవం, సెప్టెంబర్ 28: అన్నమయ్య జిల్లా ఎస్పీ శ్రీ ధీరజ్ కునుబిల్లి, ఐపీఎస్ ఆదేశాల మేరకు రాయచోటి పట్టణంలో ప్రత్యేక డ్రైవ్ నిర్వహించబడింది. ఈ సందర్భంగా 7మంది మైనర్ డ్రైవర్లు గుర్తించబడి, వారిని పోలీస్ స్టేషన్‌కు పిలిపించి వారి తల్లిదండ్రులతో కలిపి కౌన్సిలింగ్ ఇచ్చారు. అదే సమయంలో వారికి భారీ మొత్తంలో జరిమానాలు విధించబడ్డాయి. మైనర్‌కు వాహనం ఇచ్చిన యజమానులూ చట్టపరమైన ముద్దాయిలుగానే పరిగణించబడతారు అని పోలీసులు హెచ్చరించారు. తల్లిదండ్రులు స్వయంగా జాగ్రత్త వహించి చిన్నపిల్లలకు వాహనాలు ఇవ్వకూడదని రాయచోటి అర్బన్ ఇన్స్పెక్టర్ బి.వి. చలపతి తెలిపారు. ఇన్స్పెక్టర్ సూచన మైనర్లకు





వాహనాలు ఇవ్వడం కఠిన నేరం. ప్రమాదాలు, ప్రాణనష్టం నివారించాలంటే తల్లిదండ్రులే ముందుగా జాగ్రత్తలు తీసుకోవాలి. మైనర్ డ్రైవింగ్‌పై చట్టరీత్యా చర్యలు తప్పవని హెచ్చరించారు.

# కోనసీమ వైసీపీలో కుంపట్లు

కాకినాడ, సూర్యవాస్తవం, సెప్టెంబర్ 28: వైఎస్సార్‌సీపీ ప్రకటించిన రాష్ట్ర అనుబంధ విభాగ కమిటీల పదవుల జాబితాలో అంబేడ్కర్ కోనసీమ జిల్లాలో కొంత మందికి పదవులను కేటాయించింది అధిష్టానం.. ఈ పదవుల పంపకంపై అసంతృప్తి జ్వాలలు రేకెత్తుతున్నాయన్న చర్చ జరుగుతోంది.. చాలా నియోజకవర్గాల్లో పార్టీలో ఎప్పటి నుంచో జెండా మోస్తున్నవారిని పక్కన పెట్టి కేవలం నియోజకవర్గ సమన్వయకర్తలుగా వ్యవహరిస్తున్న వారికి అనుకూలంగా ఉన్నవారికే కట్టబెట్టారన్న ఆరోపణలు వెల్లువెత్తున్నాయి. అమలాపురం నియోజకవర్గ పరిధిలో అయితే పదవులన్నీ కేవలం మాజీమంత్రి, ప్రస్తుత అమలాపురం పార్లమెంటు నియోజకవర్గ సమన్వయకర్త పినిపే విశ్వరూప్‌కు అనుకూలమైన వారికే దక్కాయంటూ విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. పార్టీ కోసం కష్టపడి పనిచేసే వారిని పక్కనపెట్టిన అధిష్టానం కనీసం పార్టీలో సీనియర్ల అభిప్రాయం కూడా తెలుసుకోకుండా ఏకపక్షంగా పదవులు కట్టబెడుతోందంటూ మండిపడుతున్నారు. దీనిపై ఎవ్వరూ బహిరంగంగా స్పందించకున్నా లోలోన రగిలిపోతున్నారు. సుధీర్ఘ కాలంగా పార్టీలో ఉంటూ పార్టీ కోసం పాటుపడిన వారు చాలా మంది ఉన్నారని, కానీ వారికి ఇప్పటికీ చేదు అనుభవమే ఎదురవుతోందని వాపోతున్నారట.. ఇలా అయితే పార్టీ ఎలా బలపడుతుందని ఆవేదన వ్యక్తం చేస్తున్నారట. ఇటీవలే అంబేద్కర్ కోనసీమ జిల్లాకు రాష్ట్ర అనుబంధ విభాగ కమిటీలలో పలు హోదాల్లో 19 మందికి పదవులు ఇచ్చింది.. అయితే వీటిలో ఒకే కుటుంబంలోను, కొంత మంది నాయకులకు అనుకూలమైన వారికి పదవులు కట్టబెట్టారని ఆపార్టీలోని సీనియర్ నాయకులు గుర్రుగా ఉన్నారట.. జిల్లాలో అగ్రభాగం జిల్లా కేంద్రమైన అమలాపురం నియోజక వర్గానికి ఆరు పదవులు కేటాయించింది.. అయితే ఇందులో లోపాలను ఆపార్టీ నాయకులే ఎత్తి చూపుతున్న పరిస్థితి ఉత్పన్నమవుతుంది.. ఉదాహరణకు స్టేట్ సోషల్ మీడియా వింగ్ సెక్రటరీ, స్టేట్ బూత్ కమిటీ వింగ్ సెక్రటరీ పదవులు ఒకే కుటుంబంలోని వారికే పదవులు కేటాయించారని, పార్టీలో పనిచేసేవారు ఎవరూ లేకనే ఒకే కుటుంబంలో రెండు పదువులు కట్టబెట్టారా అంటూ కొంతమంది వైసీపీ నాయకులు మండిపడుతున్నారు. ఇదే నియోజకవర్గంలో ఇచ్చిన పదవుల్లో ఓ మహిళా నాయకురాలిపై కూడా విమర్శలు ఎక్కుపెడుతున్నారు. భర్త ప్రభుత్వ ఉద్యోగిగా ఉంటూ కూటమి నాయకులతో చెట్టాపట్టాల్ వేసుకుని తిరుగుతుంటారని, ఆయన భార్య ఇంతకు ముందు పార్టీ కోసం ఏం కష్టపడిపోయిందంటూ ఆగ్రహం వ్యక్తంచేస్తున్నారు. ఇలా పదవులపై ఆ పార్టీలోనే అసంతృప్తి సెగలు వెళ్లగక్కుతున్నారు.. వైఎస్సార్‌సీపీలో కష్టపడి పనిచేసేవారికి మొండిచేయిచూపడం ఇప్పుడేమీ కొత్తకాదని పలువురు ఆపార్టీ నాయకులు చర్చించుకుంటున్న పరిస్థితి కనిపిస్తోంది.. పార్టీ ఆవిర్భావం నుంచి జెండా మోసిన వారికి పార్టీలో నేటికీ గుర్తింపు లభించడంలేదని సుధీర్ఘకాలంగా పార్టీలో పాటుపడుతున్నవారిని ఇంకెప్పుడు గుర్తిస్తారని ఆవేదన వ్యక్తం చేస్తున్నారట.. జిల్లా అధ్యక్షుడుగా మాజీ ఎమ్మెల్యే చిర్ల జగ్గిరెడ్డి ఉన్నా మాజీ మంత్రి విశ్వరూప్ కు వెన్నంటి ఉంటేనే వారికి గుర్తింపు లభిస్తుందని, లేకపోతే మిగిలిన వారి పని దిగదుడుపేనని తీవ్ర అసంతృప్తిని వ్యక్తం చేస్తున్నారని సమాచారం. పార్టీలో అధికారంలో ఉన్నప్పుడు లేనప్పుడు అన్నతేడా లేకుండా గ్రామస్థాయి నుంచి రాష్ట్ర స్థాయి వరకు ఇచ్చిన పదవులన్నీకేవలం విశ్వరూప్ కుటుంబానికి ఆమోదయోగ్యమైన వారికే ఇస్తున్నారని, అయితే పార్టీ కార్యక్రమాల విషయంలో ఏస్థాయిలో వారు పార్టీకి ఉపయోగపడుతున్నారో అన్నది ఇప్పటికైనా అధిష్టానం గుర్తెరగాలని హితవు పలుకుతున్నారట.. ఇప్పటికే పార్టీ తగిన నష్టాన్ని మూటకట్టుకోవాల్సి వచ్చిందని, రాబోయే రోజుల్లో ఇదే కొనసాగితే మరింత నష్టపోయే పరిస్థితి తప్పదని ఆందోళన వ్యక్తం చేస్తున్నారట.

# దశమి నాటికి అమరావతి సర్కార్ భవనం.. ఓపెనింగ్

**• 6 ఎకరాలు... 160 కోట్లు..!**

విజయవాడ, సూర్యవాస్తవం, సెప్టెంబర్ 28: ఎట్టకేలకు అమరావతిలో తొలి బిల్డింగ్ రెడీ అయింది. ఎంతవరకు కార్యకలాపాలు సాగిస్తున్న బిల్డింగ్స్ అన్నీ కూడా తాత్కాలిక రాజధానిలో భాగమే. దీనిపైన కూటమి ప్రభుత్వం ఎప్పటికప్పుడు విమర్శలు ఎదుర్కొంటూ వచ్చింది. రెండోసారి అధికారంలోకి వచ్చాక గత అనుభవాల దృష్ట్యా రాజధాని పనులను వేగవంతం చేసింది. అందులో భాగంగా అమరావతిలో మొట్టమొదటి శాశ్వత కార్యాలయం రెడీ అయింది. అమరావతి పనులను సమీక్షించే సీఆర్డీఏ కార్యాలయ భవనంగా సీడ్ యాక్సీస్ రోడ్ లో రాయపూడి వద్ద సీఆర్డీఏ బిల్డింగ్ ని గ్రాండ్ గా కట్టారు బిల్డింగ్‌ని ఉ+7 మోడల్లో కట్టారు. బిల్డింగ్ ని బయటి నుంచి చూసే వాళ్లకు అమరావతి ని గుర్తు చేసేలా "ం" అనే అక్షరం కనిపించేలా డిజైన్ చేశారు. దీనిలో మొదటి అంతస్తులో ఇంటిగ్రేటెడ్ కమాండ్ కంట్రోల్ యూనిట్ ఉంటుంది. ఇక్కడి నుంచే అమరావతి రాజధాని పనుల సమీక్ష, పొల్యూషన్ కంట్రోల్, వర్షపు నీటిని పంప్ చేయడం వంటి పనులను సూపర్వైజ్ చేస్తుంటారు. రెండు మూడు నాలుగు అంతస్తులను సీఆర్డీఏ సిబ్బంది, అధికారులు వాడుకుంటారు. 5,6 అంతస్తులను అమరావతి డెవలప్మెంట్ కార్పొరేషన్ తన కార్యాలయంగా వాడుకోబోతుంది. అమరావతిలో ఎలాంటి సంస్థలు రావాలి, రాజధాని అభివృద్ధి వంటి అంశాలను ఈ సంస్థ మానిటరింగ్ చేస్తుంది. ఇక ఏడో అంతస్తులో మున్సిపల్ అండ్ అర్బన్ డెవలప్మెంట్ మినిస్టర్ కార్యాలయం ఉంటుంది. ప్రస్తుతం ఆ శాఖకు మంత్రి నారాయణ. పూర్తిస్థాయిలో రాజధాని నిర్మాణం, అభివృద్ధి పనులు ఆయన ఆధ్వర్యంలో జరుగుతున్నాయి కాబట్టి ఆయన కార్యాలయం కూడా బిల్డింగ్ లోనే ఉండాలని ముఖ్యమంత్రి సూచించడంతో తన ఆఫీసు కూడా ఇక్కడే ఏర్పాటు చేసుకున్నారు. ఈ బిల్డింగ్ టెర్రస్ పై ఉద్యోగుల కోసం జిమ్, కేఫ్ వంటి ఏర్పాట్లు చేసారు. అమరావతి రాజధానిలో మొట్టమొదటి బిల్డింగ్ గా నిలిచిపోయే సీఆర్డీఏ భవంతిని వరల్డ్ క్లాస్ టెక్నాలజీ తో నిర్మించారు. గ్రౌండ్ ఫ్లోర్ లో పూర్తిగా మోడరన్ గా ఉండే రిసెప్షన్, బిల్డింగ్ పైకి వెళ్లడానికి ఐదు లిఫ్టులు, ఫైర్ ఎగ్జిట్, వృత్తాకారంలో ఉండే స్టెప్స్, సెంట్రలైజ్డ్ ఏసి, ఎటు చూసినా అద్భుతంగా వెలుగుతూ ఉండే లైట్స్ లాంటి ఏర్పాట్లు దీనిలో ఉన్నాయి. నిజానికి ఈ బిల్డింగ్ నిర్మాణం కోసం 2014-19 కాలంలోనే అప్పటి కూటమి ప్రభుత్వం ప్లాన్ రెడీ చేసింది. కానీ మధ్యలో ప్రభుత్వం మారడం, అమరావతి పనులు వెనక పడడం వంటి పరిణామాలు చోటు చేసుకున్నాయి. ఇప్పుడు కూటమి మళ్ళీ అధికారం లోకి రావడంతో బిల్డింగ్ నిర్మాణాన్నీ వేగంగా పూర్తి చేశారు. దీనికోసం 6 ఎకరాలు కేటాయించగా దానిలో 3.62 ఎకరాల్లో బిల్డింగ్ ఉండబోతోంది. మిగిలిన 2.51 ఎకరాల్లో పార్కింగ్, గ్రీనరీ ఏర్పాట్లు చేశారు. బిల్డింగ్ నిర్మాణం కోసం టెండర్లు పిలిచినప్పుడు 160 కోట్లతో కేపీసీ సంస్థ ఈ ప్రాజెక్టును చేజిక్కించుకుంది. నిజానికి ఈ బిల్డింగ్ ప్రారంభోత్సవం ఎప్పుడో జరిగిపోయి ఉండాల్సింది. అయితే వర్షాల కారణంగా బ్యూటిఫికేషన్ పనులు లేట్ అయ్యాయి. వీలైనంత త్వరగా ఈ పనులు పూర్తి చేసి అక్టోబర్ 2న గాని లేదా అదే నెలలో మరో తేదీని గాని తేదీన గానీ బిల్డింగ్ ని ప్రారంభించబోతుంది కూటమి ప్రభుత్వం.

### అల్లూరుపాడు బ్యాలెన్సింగ్ రిజర్వాయర్ పనులు

# వేగవంతం చేయాలి

**• ఎమ్మెల్సీ బల్లి కళ్యాణ్ చక్రవర్తి**



నాయుడుపేట, సూర్యవాస్తవం, సెప్టెంబర్ 28: వెంకటగిరి నియోజవర్గం డక్కిలి మండలంలోని అల్లూరుపాడు బ్యాలెన్సింగ్ రిజర్వాయర్ పనులను వేగవంతం చేసి, అవసరమైన పరిపాలనా అనుమతులను మంజూరు చేయాలని సీఎం నారా చంద్రబాబు నాయుడుకు ఎమ్మెల్సీ బల్లి కల్యాణ్ చక్రవర్తి విజ్ఞప్తి చేశారు. సీఎం ఛాంబర్లో శనివారం సీఎం చంద్రబాబును ఎమ్మెల్సీ బల్లి కళ్యాణ్ చక్రవర్తి మర్యాదపూర్వకంగా కలిసి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్సీ మాట్లాడుతూ 2018లో ప్రభుత్వం ఈ ప్రాజెక్టుకు రూ 310.39 కోట్ల పరిపాలనా అనుమతి ఇచ్చి పనులు ప్రారంభించినా, భూసేకరణ, అటవీ అనుమతులు, మట్టి కొరతల కారణంగా పురోగతి లేకపోయిందని తెలిపారు. ప్రస్తుతం సమస్యలు పరిష్కార దశలో ఉన్నాయని, తాజా అంచనాల ప్రకారం శేష పనుల వ్యయం రూ 733.77 కోట్లు కాగా ఇప్పటికే మంజూరైన నిధులు మినహాయిస్తే రూ 423.38 కోట్లకు కొత్త పరిపాలనా అనుమతి అవసరమని ఎమ్మెల్సీ సీఎం కు వివరించారు. ప్రాజెక్టు పూర్తయితే 90,464 ఎకరాలకు సాగునీరు, 223 గ్రామాలకు త్రాగునీటి సదుపాయం లభిస్తుందని, జిల్లా రైతులకు ప్రయోజనం కలుగుతుందని ఎమ్మెల్సీ పేర్కొన్నారు.

## రసవత్తరంగా జూబ్లీహిల్స్ బై పోల్స్

హైదరాబాద్, సూర్యవాస్తవం, సెప్టెంబర్ 28: తెలంగాణ రాజకీయాల్లో జూబ్లీహిల్స్ ఉప ఎన్నికలు గతంలో ఎన్నడూ లేనివిధంగా తీవ్ర ఉత్కంఠ రేపుతున్నాయి. సిట్టింగ్ బిఆర్ఎస్ ఎమ్మెల్యే మాగంటి గోపీనాథ్ అకాల మృతితో ఉప ఎన్నిక అనివార్యమైంది. ఇప్పటికే ప్రధాన పార్టీలలో ఎమ్మెల్యే సీటు కోసం పోటీ పీక్స్‌కు చేరుకుంది. తాజాగా బిఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థిగా సిట్టింగ్ ఎమ్మెల్యే, దివంగత నేత మాగంటి గోపీనాథ్ భార్య సునీతకు టిక్కెక్ ఖారారు చేసింది బిఆర్ఎస్. ఇక మిగిలింది కాంగ్రెస్, బిజెపి వంతు. ఇప్పటికే బిసి అజెండాతో ముందుకెళ్తున్నట్లు ప్రకటించిన అధికార కాంగ్రెస్‌పార్టీ, బిసి అభ్యర్థినే జూబ్లి హిల్స్ ఎమ్మెల్యే బరిలో దింపేందుకు సిద్ధమైంది. వ్యూహంలో భాగంగా మైనర్టీలను బుజ్జగించే మాస్టర్ ప్లాన్‌తో అజారుద్దీన్‌కు ఎమ్మెల్సీ ఇచ్చింది. అంతకు ముందు వరకూ తనకే జూబ్లీహిల్స్ ఎమ్మెల్యే టిక్కెట్ అంటూ పబ్లిక్‌గా ప్రకటనలు చేసే అజారుద్దీన్‌ను అలా కట్టడి చేయగలిగింది కాంగ్రెస్ అధిష్టానం. అయితే ఇక్కడే కాంగ్రెస్‌కు కష్టాలు మొదలయ్యాయి. జూబ్లీహిల్స్ సీటు కోసం కాంగ్రెస్‌లో ఇప్పటికే స్థానిక నేత నవీన్ యాదవ్ పోటీపడుతుంటే, తాజాగా తెరపైకి మాజీ ఎంపీ, పీసీసీ వర్కింగ్ ప్రెసిడెంట్ అంజన్ కుమార్ యాదవ్ నేను సైతం అంటూ పోటీలోకి దూసుకొచ్చారు. వీరిద్దరికీ తోడు గౌడసామాజికవర్గం నుంచి మురళీగౌడ్ పోటీపడుతున్నారు. జూబ్లీహిల్స్‌లో మొత్తం ఓటర్లు 3,92,669 మంది ఉండగా వారిలో యాదవులు, మున్నూరు కాపు, పద్మశాలి, గౌడ ఇలా 11బిసి ఉపకులాల ఓట్లన్నీ కలిపి 1,41,726 మంది ఓటర్లున్నారు. అధికంగా మున్నూరు కాపుల ఓట్లు 20,803 మంది ఉండగా, ఎమ్మెల్యే సీటు కోసం ప్రధాన పోటీలో ఉన్న అభ్యర్థులు మాత్రం యాదవ సామాజిక వర్గానికి చెందిన వారు కావడం ఇక్కడ ప్రధాన ట్విస్ట్‌గా చెప్పవచ్చు. మున్నూరు కాపుల నుంచి దానం నాగేందర్ పేరు మొదట్లో వినిపించినప్పటికీ, పార్టీ ఫిరాయింపు చిక్కుల్లో ఉన్న దానం జూబ్లీహిల్స్ వైపు చూసే అవకాశాలు దాదాపు లేనట్టే. బిసి ఓటర్లలో యాదవ సమాజిక వర్గం ఓట్లు 15వేలకుపైగా ఉంటాయి. కానీ ఇతర కులాలో జనాకార్షక నేతలు లేకపోవడంతో బిసిలో ఈసారి సీటు యాదవ సామాజిక వర్గాన్ని వరించే అవకాశాలు ఎక్కువగా ఉన్నట్లు పొలిటికల్ టాక్ నడుస్తోంది. కమ్మ, రెడ్డి, ఆంధ్రా కాపు, వెలమ ఇలా వివిధ ఓసీ ఉప కులాలతో కలిపి జూబ్లీహిల్స్ నియోజకవర్గంలో ఓసీ ఓటర్లు మొత్తం 67,480 మంది ఉన్నారు. సిట్టింగ్ ఎమ్మెల్యే దివంగత మాగంటి గోపీనాథ్ సైతం ఓసీ సామాజిక వర్గానికి చెందిన నేత, ఈయన మూడుసార్లు ఇదే నియోజకవర్గం నుంచి గెలుపొందారు. అంతకు ముందు ఈ నియోజకవర్గం నుంచి గెలిచిన విష్ణువర్ధన్‌రెడ్డి సైతం ఓసీ సామాజిక వర్గానికి చెందిన వాడే కావడంతో వరుసగా నాలుగుసార్లు ఈ నియోజవర్గం నుంచి ఓసీ అభ్యర్థి ఎమ్మెల్యేగా గెలుపొందారు. తాజాగా అధికార కాంగ్రెస్ పార్టీ బిసి అభ్యర్దిని పోటీలోకి దించడంతో బిసి వర్సెస్ ఓసీ కులాల మధ్య గట్టి పోటీ ఉండే అవకాశాలు ఎక్కువగా ఉన్నాయి. బిసిల తరువాత ఇక్కడ ముస్లిం మైనార్టీ ఓట్లు 96,546మందితో రెండో స్థానంలో ఉన్నప్పటికీ ఈసారి బరిలో ఓసీ అభ్యర్థి పేరు తెరపైకి రాకపోవడంతో మైనార్టీ ఓటర్లే అభ్యర్థుల గెలుపోటములు డిసైడ్ చేసే ఫ్యాక్టర్‌గా చెప్పవచ్చు. అభ్యర్థి ఎవరు అనేది ఓక్లారిటీ రానప్పటికీ మాలెక్కలు మాకున్నాయంటూ బిజెపికూడా దూసుకుపోతోంది. సింపథీ వర్కవుట్ అవుతుందనే ఆశతో బిఆర్ఎస్ ఉంటే, బిసి నినాదం గెలుపు తెచ్చి పెడుతుందనే ధీమాతో కాంగ్రెస్ ఉంది. రెండు దశాబ్దాల తరువాత జూబ్లీహిల్స్‌లో బిసి వర్సెస్ ఓసీ కులాల మధ్య హోరాహోరీ పోరు రసవత్తరంగా మారింది.

# టీబీజేపీ ఎంపీలకు క్లాస్

హైదరాబాద్, సూర్యవాస్తవం, సెప్టెంబర్ 28: తెలంగాణలో బిజెపి నేతల మధ్య నెలకొన్న అంతర్గత విభేదాలపై ఢిల్లీ పెద్దలు ఫోకస్ పెట్టారా? అంటే అవుననే సమాధానం వినిపిస్తోంది. వచ్చే ఎన్నికల్లో పాగా వేసేందుకు ఇప్పటి నుంచి ఢిల్లీ పెద్దలు రంగంలోకి దిగారనే చర్చ నడుస్తోందట. పార్టీలో పంచాయితీలు మాని అందరూ కలిసి పని చేయకపోతే తీవ్ర పరిణామాలు ఉంటాయని నేతలు తీరు మార్చుకోవాలనే ఇండికేషన్ హస్తిన నుంచి వచ్చిందన్న టాక్ స్థానికంగా నడుస్తోంది. స్థానిక సంస్థల ఎన్నికలే టార్గెట్‌గా పెట్టుకున్న బీజేపీ పెద్దలు. రాజకీయాల్లో అనుకున్న లక్ష్యాలు అధిగమించాలంటే పార్టీలో అందరూ కలిసికట్టుగా సమిష్టిగా పని చేయాల్సి ఉంటుంది. అయితే స్థానిక సంస్థల ఎన్నికలే ప్రధాన ఎజెండాగా భవిష్యత్తులో తెలంగాణ అధికార పగ్గాలే టార్గెట్ గా ముందుకు వెళ్ళాలనే కాషాయ పార్టీ సంకల్పానికి సొంత పార్టీలోనే ఏ ఒక్క నేత సహకరించడం లేదనే టాప్ పొలిటికల్ సర్కిల్స్ లో పాటు ఢిల్లీ పెద్దల దాకా పోయిందట. రాష్ట్రంలో అనుకున్న ఫలితాలు అందాలంటే స్థానిక సంస్థల ఎన్నికల్లో పాగా వేయడమే కాషాయ దలం లక్ష్యంగా పెట్టుకుంది. రాష్ట్ర బిజెపి అధ్యక్షుడు రామచంద్రరావు వ్యూహాత్మకంగా పార్టీ బలోపేతానికి కార్యక్రమాలను ప్లాన్ చేస్తూ ఉంటే ఆ దిశగా ముందుకు వెళ్ళాల్సిన కొంతమంది కీలక నేతల అడుగులు పక్కదారులు పడుతున్నాయట. నాయకత్వం దిశా నిర్దేశానికి భిన్నంగా వ్యవహరిస్తున్నారట. గ్రామీణ ప్రాంతాల్లో విస్తృతంగా తిరిగి పార్టీ బలోపేతం చేయాల్సిన నేతలు వారి వారి నియోజక వర్గాలకే పరిమితం అవుతున్నారట. పార్టీ కార్యక్రమాలకు దూరంగా ఉండడం ఒకరిపై ఒకరు దుమ్మెత్తి పోసుకోవడం లాంటి అంశాలు రాష్ట్ర బీజేపీని అదోగతి పాలు చేస్తున్నాయనే చర్చ సర్వత్రా నడుస్తున్న తరుణంలో రాష్ట్ర బీజేపీ ఎంపీలు ఢిల్లీకి వెళ్ళడం చర్చనీయ అంశంగా మారింది. తెలంగాణ బీజేపీ ఎంపీలంతా ఢిల్లీలో మకాం వేశారు. అంతర్గత విభేదాలపై నేతల స్ట్రోక్ ఇచ్చిన బాస్‌లు. పార్టీ అగ్రనేతలు మోడీ, షా, నడ్డాలు ప్రత్యేకంగా తెలంగాణ ఎంపీలతో ప్రత్యేకంగా సమావేశం అయ్యారని టాక్ నడుస్తోంది. తెలంగాణ బిజేపీలో జరుగుతున్న పరిణామాలపై నేతల మధ్య ముదురుతున్న విభేదాల ముసలంపై నేతలకు గట్టిగానే స్ట్రోక్ ఇచ్చారనే చర్చ పార్టీ శ్రేణుల్లో నడుస్తోంది. రాష్ట్రంలో బీజేపీకి అధికారం అనే లక్ష్యాన్ని చేరేందుకు అవకాశాలు ఉన్నప్పటికీ నూతన అధ్యక్షుడు ఎన్నిక తర్వాత పార్టీలో పరిణామాలు పూర్తిగా గాడి తప్పిపోయాయని ఢిల్లీ పెద్దల దృష్టికి వెళ్ళిందట. గోషా మహల్ ఎమ్మెల్యే రాజాసింగ్ రాజీనామా ఆ పార్టీని ఒక కుదుపు కుదుపేసింది. రాజాసింగ్ రాజీనామా కీలక నేతలు ఒకరిపై ఒకరు దుమ్మెత్తి పోసుకోవడం వంటివి ఆ పార్టీ పరువును బజారు పెడుతున్నాయి. అవకాశాలను అందిపుచ్చుకోలేక పోతున్నారని అసహనం. అనేక అంశాలు అవకాశాలుగా వచ్చినప్పటికీ సొంత అజెండాలతో నడుస్తున్న రాష్ట్ర బిజెపీ నేతలు వాటిని అందుపొర్చుకోవడంలో విఫలం అవుతున్నారని ఢిల్లీ పెద్దల దృష్టికి వచ్చిందట. తాజాగా మాయల ఫకీరు ప్రాణం చిలుకలో ఉన్నట్టు కాళేశ్వరం అంశంలో మాజీ ముఖ్యమంత్రి కెసిఆర్ భవితవ్యం బిజెపీ చేతుల్లో పడినట్లయింది. కాళేశ్వరం అంశమే కాదు ఆరు గ్యారెంటీలతో అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ పార్టీ వైఫల్యాలను ఎండగట్టడంలో పూర్తిగా బీజేపీ విఫలం అయ్యిందనే చర్చ ఆ పార్టీలోనే జరుగుతోంది. ఇవన్నీ నిశ్చితంగా గమనిస్తూ వస్తున్న అధిష్టానం రాష్ట్ర బీజేపీ పై ఫోకస్ చేస్తూ అసహనం వ్యక్తం చేస్తూ వస్తుంది. ఇంతకాలం రాష్ట్ర నేతల విషయంలో ఉదాసీనంగా వ్యవహరించిన ఢిల్లీ కమలనాధులు ఈసారి రాష్ట్ర బిజెపి నేతలపై తీవ్ర అసహనంతో ఉన్నారట. ఇక నుంచి సిగ్నల్స్ క్రాస్ చేస్తామంటే ఫినాల్టీలు ఉండవు. ఏకంగా లైసెన్నే రద్దవుతాయనే సంకేతాలు తెలంగాణ బిజెపి ఎంపీలకు ఇచ్చారనే టాక్ ఇంటర్నల్ గా నడుస్తుంది. అందులో భాగంగానే ముందు రాష్ట్ర ఎంపీలపై ఫోకస్ చేశారనే టాక్ నడుస్తుంది. ఉపరాష్ట్రపతి ఎన్నిక సందర్భంగా ఎంపీలతో పార్టీ పరిస్థితులు అంతర్గత అంశాలపై పార్టీ పెద్దలు చర్చించారనే టాక్ వినిపిస్తుందట. తెలంగాణకు సంబంధించి దిశా నిర్దేశం చేసే అంశాలు ఏవి మాట్లాడడం లేదట. నేరుగా యాక్షన్ లోకే దిగారట. పద్ధతి మార్చుకుంటారా లేక మిమ్మల్ని మార్చమంటారా? ఇంకెన్నాళ్లు చూడాలి మీ పంచాయతీలు అనే విధంగా ఢిల్లీ పెద్దలు హెచ్చరికలు ఇచ్చారనే గుసగుసలు బలంగా వినిపిస్తున్నాయి. మొత్తం మీద నేతల ఆధిపత్య పోరుతోనే కకావికలం అవుతున్న తెలంగాణ కమలం పార్టీపై అధిష్టాన పెద్దలు తీసుకునే నిర్ణయాలు ఏ విధంగా ఉండబోతాయనే చర్చ నడుస్తోంది. రాష్ట్ర అధ్యక్షుడు ఎన్నిక తర్వాత నేతల మధ్య రగులుకున్న మంటలు చల్లారకముందే తాజాగా కమిటీల రూపంలో మరో కుంపటి వచ్చి పడడంతో రాబోవు కాలంలో రాష్ట్ర బిజెపీ ముఖచిత్రం ఏ విధంగా ఉంటుంది? ఢిల్లీ పెద్దలు ఇచ్చిన సూచనలు డైరెక్షన్స్ ను పార్టీ నేతలు ఎలా ముందుకు తీసుకెళ్తారు అనేది చూడాలి.

# వైభవంగా ... గరుడసేవ











# ఆ కథలతో సినిమా తెరకెక్కిస్తారనుకోలేదు

## 'కాంతార: చాప్టర్ 1' ప్రీ రిలీజ్ వేడుకలో ఎన్టీఆర్



'దాదాపు మూడేళ్ళ వయసున్నప్పుడు.. మా అమ్మమ్మ కుందాపుర సమీపంలోనే మన ఊరు అని చెప్పేది. దానికి సంబంధించిన కథలు చెప్పేది. అవన్నీ నాకు నచ్చేవి. అయితే 'ఇలా నిజంగానే జరుగుతుందా?' అని నాకెన్నో సందేహాలొచ్చేవి. గుళిక, పంజుర్లి గురించి తెలుసుకోవా లనిపించేది. నేను విన్న ఆ కథలతో ఓ దర్శకుడు సినిమా తెరకెక్కిస్తాడని అనుకోలేదు. నా సోదరుడు రిషబ్‌శెట్టి దాన్ని సాధ్యం చేశాడు. నేను బాల్యంలో విన్న కథలను తెరపై చూసి ఆశ్చర్యపోయా.. దాని గురించి మాటల్లో చెప్పలేను. కథ తెలిసి నేను ఇలా అయిపోతే.. కొత్తగా తెలుసుకున్న వారు ఏమయ్యారో అదే 'కాంతార' ఫలితం అని ఎన్టీఆర్ అన్నారు. 'కాంతార'తో పాన్ ఇండియా బ్లాక్‌బస్టర్ అందుకున్న రిషబ్ శెట్టి మోస్ట్ ఎవైటెడ్ ప్రీక్వెల్ 'కాంతార: చాప్టర్ 1'తో రాబోతున్నారు. ఈ చిత్రాన్ని ఆయన స్వయంగా దర్శకత్వం వహించి, నటించారు. హెూంబలే ఫిల్మ్స్ నిర్మించిన ఈ చిత్రం అక్టోబర్ 2న దసరాకు విడుదల కానుంది.

ఈ సందర్భంగా మేకర్స్ ఆదివారం ప్రీరిలీజ్ ఈవెంట్ నిర్వహించారు. అగ్రకథానాయకుడు ఎన్టీఆర్ ముఖ్య అతిథిగా హాజరైన, ఈ వేడుక చాలా గ్రాండ్‌గా జరిగింది. ఎన్టీఆర్ మాట్లాడుతూ, 'చాలా అరుదైన దర్శకుడు రిషబ్. 24 క్రాఫ్ట్‌లో అన్ని క్రాఫ్ట్స్‌ని ఆయన డామినేట్ చేయగలరు. రిషబ్ లేకపోతే నిజంగా ఈ సినిమాని ఈ లెవెల్‌లో తీయగలిగేవారా అనిపిస్తుంది. ఉడిపి కృష్ణుడు గుడికి తీసుకెళ్లాలని మా అమ్మ కోరిక. రిషబ్ లేకపోతే ఆ దర్శనం అలా అయ్యేది కాదు. ఆ భాగ్యం కలిగేది కాదు. పనులన్నీ మానుకొని కుటుంబ సభ్యులులాగా మాతో వచ్చారు. సొంత కుటుంబ సభ్యుల్లా చూసుకున్నారు. అక్కడికి వెళ్ళినప్పుడు 'కాంతార చాప్టర్ వన్' కోసం ఆయన ఎంత కష్టపడుతున్నారో చూసే అవకాశం దొరికింది. ఈ సినిమా తీయడం అంత ఈజీ కాదు. ఒక గుడికి తీసుకెళ్లారు. నిజానికి ఆ గుడికి వెళ్ళడానికి మార్గమే లేదు. అలాంటి మార్గాన్ని క్రియేట్ చేసుకున్నారు. 'కాంతార' రిషబ్ శెట్టి డ్రీమ్. ఈ డ్రీమ్‌ని ఫుల్ ఫిల్ చేయడానికి హెూంబలే ఫిల్మ్స్ సపోర్ట్ చేసింది. ఇండియన్ ఫిలిమ్స్‌లో ఒక గొప్ప బ్లాక్ బాస్టర్ చిత్రంగా ఈ చిత్రం ప్రస్ఫుటంగా కనబడాలని మనస్ఫూర్తిగా దేవున్ని కోరుకుంటున్నాను' అని తెలిపారు.

'మీ అందరి ప్రేమకు, సపోర్ట్‌కి ధన్యవాదాలు. ఎన్టీఆర్ నాకు ఫ్రెండ్, బ్రదర్. ఆయనతో మాట్లాడుతున్నప్పుడు నాకు ఒక బ్రదర్‌తో ఉన్న ఫీలింగ్ కలుగుతుంది. ఈ వేడుకను హైదరాబాద్‌లో జరుపుకోవడం, దీనికి ఎన్టీఆర్ రావడం చాలా ఆనందంగా ఉంది. తెలుగు ఆడియన్స్‌కి హృదయపూర్వక నమస్కారాలు. ఈ సినిమాకి మీరందరూ సపోర్ట్ చేసి మంచి విజయాన్ని అందించాలని కోరుకుంటున్నాను. తప్పకుండా అక్టోబర్ 2న ఈ సినిమాని అందరూ థియేటర్స్‌లో చూసి ఆశీర్వదించాలని ఆశిస్తున్నాను' అని హీరో, దర్శకుడు రిషబ్ శెట్టి చెప్పారు. మైత్రి మూవీ మేకర్స్ నిర్మాత రవి శంకర్ మాట్లాడుతూ,' 'కాంతార' ఎక్స్ట్రార్డినరీ. రిషబ్ లుక్ మైండ్ బ్లోయింగ్. ట్రైలర్ చూసిన తర్వాత ఇప్పుడే సినిమా చూడాలనే ఫీలింగ్ కలిగింది. ఈ సినిమా చూసిన ఒకరిద్దరూ అద్భుతమైన సినిమా అని చెప్పారు. వాళ్ళు చెప్పింది మన స్ఫూర్తిగా నిజమవ్వాలని కోరుకుంటున్నాను. ఈ సినిమా పాన్ ఇండియా లెవెల్‌లో చాలా పెద్ద నెంబర్స్ కలెక్ట్ చేస్తుందని బలంగా నమ్ముతున్నాను. ఎన్టీఆర్‌తో మేము చేస్తున్న సినిమాలో కూడా రుక్మిణి హీరోయిన్. ఎన్టీఆర్‌తో చేస్తున్న సినిమా వేరే లెవల్' అని తెలిపారు. మైత్రి డిస్ట్రిబ్యూటర్ శశిధర్ రెడ్డి, హీరోయిన్ రుక్మిణి వసంత్, కాస్ట్యూమ్ డిజైనర్ ప్రగతి శెట్టి, హెూంబలే ఫిల్మ్స్ కో ఫౌండర్ చలువే గౌడ, లిరిక్ రైటర్ రాంబాబు గోసాల తదితరులు ఈ వేడుకలో పాల్గొని, చిత్ర విజయాన్ని ఆకాంక్షించారు.

# దసరా కానుకగా 'ధన పిశాచి' సాంగ్ రిలీజ్



సుధీర్ బాబు, సోనాక్షి సిన్హా ప్రధాన పాత్రలలో నటిస్తున్న మోస్ట్ ఎవైటెడ్ సూపర్ నేచురల్ మైథలాజికల్ థ్రిల్లర్ 'జటాధర'. ఈ పాన్-ఇండియా ద్విభాషా చిత్రానికి వెంకట్ కళ్యాణ్, అభిషేక్ జైస్వాల్ దర్శకత్వం వహించారు. ఇటీవల రిలీజ్ అయిన టీజర్ నేషనల్ వైడ్‌గా వైరల్ అయ్యింది. ఫస్ట్ ట్రాక్ 'సోల్ ఆఫ్ జటాధార'కి అద్భుతమైన రెస్పాన్స్ వచ్చింది. విజయదశమి కానుకగా ఈ సినిమా నుంచి అక్టోబర్ 1న 'ధన పిశాచి..' సాంగ్ రిలీజ్ చేస్తున్నారు. ఈ సందర్భంగా రిలీజ్ చేసిన సాంగ్ అనౌన్స్మెంట్ పోస్టర్ అందరిలో ఆసక్తిని రేకెత్తిస్తోంది. దివ్య ఖోస్లా, శిల్పా శిరోద్కర్, ఇంద్రకృష్ణ, రవి ప్రకాష్, నవీన్ నేని, రోహిత్ పాఠక్, ఝాన్సీ, రాజీవ్ కనకాల, సుభలేఖ సుధాకర్‌తో పాటు ప్రముఖ నటీనటులు నటిస్తున్న ఈ చిత్రం మంచికి- చెడుకి, వెలుగుకి-చీకటికి, మానవ సంకల్పానికి-విధికి మధ్య జరిగే అద్భుతమైన పోరాటాన్ని చూపించబోతోంది అని మేకర్స్ తెలిపారు. జీ స్టూడియోస్, ప్రేరణ అరోరా సమర్పిస్తున్న ఈ చిత్రాన్ని ఉమేష్ కుమార్ బన్సల్, శివిన్ నారంగ్, అరుణ అగర్వాల్, ప్రేరణ అరోరా, శిల్పా సింగ్‌హల్, నిఖిల్ నందా నిర్మించారు. అక్షరు కేజ్రీవాల్, కుస్సుమ్ అరోరా సహ నిర్మాతలుగా వ్యవహరిస్తున్నారు. డివ్యా విజరు క్రియేటివ్ ప్రొడ్యూసర్‌గా, భావిని గోస్వామి సూపర్వైజింగ్ ప్రొడ్యూసర్‌గా ఉన్నారు. సినిమాకి పవర్‌ఫుల్ సౌండ్‌స్కేప్‌ను జీ మ్యూజిక్ కో అందిస్తోంది. నవంబర్ 7న హిందీ, తెలుగు భాషల్లో ఈ సినిమా విడుదల కానుంది.

# సరికొత్త అనుభూతినిచ్చే 'రాజా సాబ్'



అగ్ర కథానాయకుడు ప్రభాస్, డైరెక్టర్ మారుతి కాంబినేషన్‌లో రూపొందుతున్న చిత్రం 'రాజా సాబ్'. పీపుల్ మీడియా ఫ్యాక్టరీ నిర్మిస్తోంది. ఈ చిత్ర ట్రైలర్‌ను ఈ నెల 29వ తేదీ సాయంత్రం 6 గంటలకు రిలీజ్ చేయబోతున్నట్లు మేకర్స్ ప్రకటించారు. ఈ మోస్ట్ అవేటెడ్ అనౌన్స్‌మెంట్‌తో రెబెల్ ఫ్యాన్స్‌తో పాటు మూవీ లవర్స్ హ్యాపీగా ఫీలవుతున్నారు. ఈ అనౌన్స్ మెంట్ సందర్భంగా విడుదల చేసిన పోస్టర్‌లో ప్రభాస్, సంజయ్ దత్ కాంబో స్టిల్ ఆసక్తి కలిగిస్తోంది. దీంతో ట్రైలర్ రిలీజ్ అనౌన్స్‌మెంట్ సోషల్ మీడియాలో సెన్సేషన్ క్రియేట్ చేస్తోంది. ఈ సిని మాను భారీ ప్రొడక్షన్ వ్యాల్యూస్‌తో అన్ కాంప్రమైజ్డ్‌గా నిర్మిస్తున్నారు నిర్మాత టీజీ విశ్వప్రసాద్. ప్రభాస్ ఇప్పటిదాకా చేయని రొమాంటిక్ హర్రర్ జోనర్‌లో ఈ సినిమాను దర్శకుడు మారుతి రూపొంది స్తుండటంతో ఈ సినిమా మీద అందరిలో క్యూరియాసిటీ ఏర్పడుతోంది.

ఈ సినిమాతో ప్రేక్షకులకు ఎవర్ గ్రీన్ సినిమాటిక్ ఎక్స్‌పీరియన్స్ ఇవ్వబోతున్నారు డైరెక్టర్ మారుతి అని చిత్ర యూనిట్ తెలిపింది. 'ప్రభాస్ ఇప్పటివరకు నటించిన చిత్రాలు, చేసిన పాత్రలతో పోలిస్తే ఈ సినిమాలో ఆయన పూర్తిగా కొత్తగా కనిపించి, సర్‌ప్రైజ్ చేయబోతున్నారు. ఆయన పాత్రను, క్యారెక్టర్ స్టయిల్‌ను దర్శకుడు మారుతి ఎంతో అద్భుతంగా డిజైన్ చేశారు. ఈ సినిమా ప్రభాస్ ఫ్యాన్స్‌తోపాటు ప్రేక్షకులకు కూడా సరికొత్త అనుభూతినిస్తుందనే నమ్మకంతో ఉన్నాం' అని మేకర్స్ తెలిపారు. నిధి అగర్వాల్, మాళవిక మోహనన్, రిద్ధి కుమార్, సంజయ్ దత్ తదితరులు నటిస్తున్న ఈ చిత్రానికి ఎడిటింగ్ - కోటగిరి వెంకటేశ్వరరావు, సినిమాటోగ్రఫీ - కార్తీక్ పళని, మ్యూజిక్ - తమన్, ఫైట్ మాస్టర్ - రామ్ లక్ష్మణ్, కింగ్ సోలొమన్, ప్రొడక్షన్ డిజైనర్- రాజీవన్, క్రియేటివ్ ప్రొడ్యూసర్ -ఎస్ కేఎన్, ఎగ్జిక్యూటివ్ ప్రొడ్యూసర్ - టీజీ కృతి ప్రసాద్, కో ప్రొడ్యూసర్ - వివేక్ కూచిభొట్ల, ప్రొడ్యూసర్ - టీజీ విశ్వప్రసాద్.



- పాకిస్తాన్ 146/10, భారత్ 150/5
- ఛేదనలో తిలక్ వర్మ వీరోచిత ఇన్నింగ్స్
- ఫైనల్లో పాకిస్తాన్‌పై ఘన విజయం
- రికార్డు 9వ ఆసియా టైటిల్ వశం




*అభిషేక్ శర్మ (5)ఆరంభంలోనే అవుటయ్యాడు. శుభ్‌మన్ గిల్ (12) మళ్లీ నిరాశపరిచాడు. కెప్టెన్ సూర్యకుమార్ యాదవ్(1) చేతులెత్తేశాడు. ఛేదనలో 20/3తో పీకల్లోతు ఒత్తిడిలో భారత్. గెలుపు గమనాన్ని నిర్దేశించే పవర్‌ప్లేలో పాకిస్తాన్ పైచేయి. టైటిల్ చేజారిందా? అనే అందోళన మొదలైన క్షణాలు..*

*కఠిన పరిస్థితుల్లో క్రీజులోకి వచ్చిన తెలుగు తేజం తిలక్ వర్మ (69 నాటౌట్) వీరోచిత ఇన్నింగ్స్‌తో చెలరేగాడు. సంజు శాంసన్ (24), శివం దూబె (33) జతగా విలువైన భాగస్వామ్యాలు నిర్మించిన తిలక్..భారత్‌ను గెలుపు బాటలో నడిపించాడు. తిలక్ వర్మ క్లాస్, మాస్ మేళవింపుతో కూడిన ఇన్నింగ్స్‌కు నెమ్మదిగా ఒత్తిడిలో చిత్తయిన పాకిస్తాన్ ఆసియా కప్‌లో ముచ్చటగా మూడోసారి భారత్ చేతిలో భంగపాటుకు గురైంది. తిలక్ దిద్దిన విజయంతో భారత్ రికార్డు తొమ్మిదోసారి ఆసియా కప్ విజేతగా అవతరించింది.*

# ఆసియాపై భారత్ తిలకం




తెలుగు తేజం తిలక్ వర్మ (69 నాటౌట్, 53 బంతుల్లో 3 ఫోర్లు, 4 సిక్స్‌లు) చితక్కొట్టాడు. ఉత్కంఠభరిత టైటిల్ పోరులో మిస్టర్ కూల్ ఇన్నింగ్స్ ఆడిన తిలక్ వర్మ అజేయ అర్ధ సెంచరీతో భారత్‌కు అద్వితీయ విజయాన్ని అందించాడు. తిలక్ వర్మకుతోడు శివం దూబె (33, 22 బంతుల్లో 2 ఫోర్లు, 2 సిక్స్‌లు), సంజు శాంసన్ (24, 21 బంతుల్లో 2 ఫోర్లు, 1 సిక్స్) రాణించటంతో ఆదివారం దుబారులో జరిగిన ఆసియా కప్ ఫైనల్లో పాకిస్తాన్‌పై భారత్ 5 వికెట్ల తేడాతో ఘన విజయం సాధించింది. 147 పరుగుల లక్ష్యాన్ని 19.4 ఓవర్లలోనే ఛేదించిన భారత్.. రికార్డు 9వ ఆసియా కప్ టైటిల్‌ను సొంతం చేసుకుంది. తొలుత పాకిస్తాన్ 19.1 ఓవర్లలో 146 పరుగులకు కుప్పకూలింది. స్పిన్నర్లు కుల్‌దీప్ యాదవ్ (4/30), అక్షర్ పటేల్ (2/26), వరుణ్ చక్రవర్తి (2/30), పేసర్ జశ్‌ప్రీత్ బుమ్రా (2/25) సమిష్టిగా రాణించారు. పాక్ ఓపెనర్లు ఫర్హాన్ (57, 38 బంతుల్లో 5 ఫోర్లు, 3 సిక్స్‌లు), ఫకర్ జమాన్ (46, 35 బంతుల్లో 2 ఫోర్లు, 2 సిక్స్‌లు) మెరిసినా.. మిడిల్, లోయర్ ఆర్డర్ స్పిన్ మాయకు కుప్పకూలింది. ఆసియా కప్ ఫైనల్లో భారత్, పాకిస్తాన్ తొలిసారి తలపడగా.. టీమ్ ఇండియా అలవోక విజయం అందుకుంది.

## తిలక్ వర్మ షో

147 పరుగుల ఛేదనలో భారత్ దారుణంగా తడబడింది. ఫామ్‌లో ఉన్న అభిషేక్ శర్మ (5) సహా శుభ్‌మన్ గిల్ (12), సూర్యకుమార్ యాదవ్ (1) తొలి నాలుగు ఓవర్లకే డగౌట్‌కు చేరారు. పాక్ పేసర్లు ఉత్సాహంలో విజృభిస్తున్న వేళ క్రీజులోకి వచ్చిన తిలక్ వర్మ (69 నాటౌట్) అసమాన ఇన్నింగ్స్ ఆడాడు. ఒత్తిడిలో ఎంతో సంయమనంతో ఆడిన తిలక్ ఆఖరు ఐదు ఓవర్లలో జూలు విదిల్చాడు. మూడు ఫోర్లు, మూడు సిక్సర్లు బాదిన తిలక్ 41 బంతుల్లో అర్ధ సెంచరీ సాధించాడు.

తొలుత సంజు శాంసన్ (24)తో కలిసి నాల్గో వికెట్‌కు 50 బంతుల్లో 57 పరుగులు జోడించాడు. శివం దూబె (33)తో కలిసి ఐదో వికెట్‌కు 40 బంతుల్లోనే 60 పరుగులు పిండుకున్నాడు. దూబె సైతం రెండేసి సిక్సర్లు, ఫోర్లతో మెరువగా.. పాక్ బౌలర్లు ఒత్తిడిలో కూరుకున్నారు. ఆఖర్లో దూబె అవుటైనా.. రింకు సింగ్ (4 నాటౌట్) విన్నింగ్ షాట్‌తో లాంఛనం ముగించాడు. పాక్ బౌలర్లలో ఫహీమ్ అష్రాఫ్ (3/29) మూడు వికెట్లు పడగొట్టాడు.

## స్పిన్ మాయాజాలం

టాస్ ఓడి తొలుత బ్యాటింగ్‌కు వచ్చిన పాకిస్తాన్‌కు ఓపెనర్లు ఫర్హాన్ (57), ఫకర్‌జమాన్(46) అదిరే ఆరంభం అందించారు. ఫర్మాన్ భారత బౌలర్లపై ఎదురుదాడి చేశా డు. మరో ఎండ్‌లో ఫకర్ జమాన్ చక్కటి సహకారం అందించాడు. ఫర్హాన్ దండెత్తటంతో స్పిన్నర్ కుల్‌దీప్ యాదవ్ తొలి రెండు ఓవర్లలోనే 23పరుగులు సమర్పించు కున్నాడు. ఫర్హాన్ ఐదు ఫోర్లు, రెండు సిక్సర్లతో 35బంతుల్లో అర్థ సెంచరీ బాదాడు. ఫర్హాన్ జోరుతో పాకిస్తాన్ భారీ స్కోరు దిశగా సాగింది. పవర్ ప్లేలో వికెట్ పడలేదు, దీంతో భారత బౌలర్లు ఒత్తిడిలో పడ్డారు. ఇన్నింగ్స్ పదో ఓవర్లో వరుణ్ చక్రవర్తి మాయకు ఫర్హాన్ నిష్క్రమించాడు. దీంతో భారత్ కాస్త తేరుకుంది.

## మాయ చేశారు..

పాకిస్తాన్ ఓ దశలో 113/1తో పటిష్టంగా నిలిచింది. 200 పరుగులపై కన్నేసిన పాక్‌ను బౌలర్లు సమిష్టిగా కొట్టారు. దీంతో పాక్ చివరి 9 వికెట్లను 33 పరుగులకే కోల్పోయింది. తొలుత తడబడిన కుల్‌దీప్.. తన ఆఖరు ఓవర్లో ఏకంగా మూడు వికెట్లు పడగొట్టాడు. వరుణ్ ఓవర్లో భారీ సిక్సర్ బాదిన ఫకర్ జమాన్.. తర్వాతి బంతికి వికెట్ కోల్పోయా డు. ఇక్కడ్నుంచి నిలకడగా వికెట్లు పడగొట్టిన భారత్.. మ్యాచ్‌ను చేతుల్లోకి తీసుకుంది. టాప్-3 బ్యాటర్లు ఫర్హాన్, ఫకర్, ఆయుబ్ (14) మినహా ఆ జట్టులో మరో బ్యాటర్ రాణించలేదు. హరీశ్ (0), సల్మాన్ (8), హుస్సేన్ (1), నవాజ్ (6), షహీన్ షా (0), ఫహీమ్ (0), రవూఫ్ (6)లు తేలిపోయారు. 19.1ఓవర్లలో 146పరుగులకు పాకిస్తాన్ కథ ముగిసింది. భారత బౌలర్లలో బుమ్రా (2/25), వరుణ్ (2/30), అక్షర్ (2/26), కుల్‌దీప్ (4/30) రాణించారు.

## తెలంగాణ లోకల్ బాడీ ఎలక్షన్స్

హైదరాబాద్, సూర్యవాస్తవం, సెప్టెంబర్ 28: తెలంగాణ ప్రభుత్వం వెనుకబడిన తరగతుల కోసం స్థానిక సంస్థల ఎన్నికల్లో 42 శాతం రిజర్వేషన్లు అమలు చేసేందుకు కీలక నిర్ణయం తీసుకుంది. 2023 ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ ప్రణాళికలో వాగ్దానం చేసిన ఈ బీసీ కోటా జీవో నెంబర్ 9 విడుదల చేసింది. రాష్ట్ర ఎన్నికల కమిషన్ స్థానిక సంస్థల ఎన్నికల షెడ్యూల్‌ను ప్రకటించనుంది. తెలంగాణ హైకోర్టు సెప్టెంబర్ 30 నాటికి ఎన్నికలు పూర్తి చేయాలని ఆదేశించింది. అధికారంలోకి వస్తే బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు ఇస్తామని కాంగ్రెస్ హామీ ఇచ్చింది. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత, మార్చి 18, 2025న బీసీ కోటాను 42%కు పెంచే బిల్లులు ఆమోదించారు. ఆగస్టు 31న మరో రెండు బిల్లులు ఆమోదించి, అన్ని వర్గాలకు 50% మించి రిజర్వేషన్లు అమలు చేసేలా చర్యలు తీసుకున్నారు. ఈ బిల్లులు గవర్నర్, రాష్ట్రపతి ఆమోదానికి పంపారు. కానీ అవి పెండింగ్‌లో ఉన్నాయి. డెడికేటెడ్ బీసీ కమిషన్ నివేదిక, కుల సర్వే ఆధారంగా 42% బీసీ కోటా నిర్ణయించారు. ఈ కోటాలో మహిళలకు 50% సబ్-కోటా కూడా ఉంటుంది. జిల్లా కలెక్టర్లు రిజర్వేషన్ మ్యాట్రిక్స్‌ను సీల్డ్ కవర్లలో పంచాయతీ రాజ్ విభాగానికి సమర్పించారు. ఈ మ్యాట్రిక్స్ ప్రకారం, గ్రామ పంచాయతీలు, మండల ప్రజా పరిషత్తులు, జిల్లా పరిషత్తులులో కోటాలు నిర్ణయిస్తారు. జీవో విడుదలైనందున వెంటనే పంచాయతీ రాజ్ విభాగంకు సిఫార్సు చేస్తుంది. ఎన్నికలు దశలవారీగా జరుగుతాయి. అయితే ఈజీవో చెల్లుబాటుపై సందేహాలు ఉన్నాయి. సెప్టెంబర్ 24న తెలంగాణ హైకోర్టు, 42% బీసీ కోటాపై పిటిషన్‌ను తిరస్కరించింది. "జీవో జారీ కాలేదు, తొందరపడి పిటిషన్ వేశారు" అని న్యాయస్థానం వ్యాఖ్యానించింది. ఇప్పుడు జీవో జారీ అయినందుకు సుప్రీంకోర్టు తీర్పునకు విరుద్ధంగా ఉందని కోర్టులో పిటిషన్లు దాఖలయ్యే అవకాశం ఉంది.

## కాంగ్రెస్ ఎమ్మెల్యేలకు ఫ్రస్టేషన్

మహబూబ్ నగర్, సూర్యవాస్తవం, సెప్టెంబర్ 28: వాస్తవానికి ఏ రాష్ట్రానికి అయినా సరే పరిశ్రమలు రావాలని అక్కడి ప్రభుత్వం కోరుకుంటుంది. పరిశ్రమల వల్ల ఉద్యోగాలు పెరుగుతాయి. ఉపాధి పెరుగుతుంది. ప్రభుత్వాలకు దండిగా ఆదాయం వస్తూ ఉంటుంది. కానీ అలాంటిది ఓ అధికార పార్టీ ఎమ్మెల్యే ఓ పరిశ్రమ మీద చిందులు తొక్కారు. అగ్గి మీద గుగ్గిలమయ్యారు. అవసరమైతే ఆ ఫ్యాక్టరీని కాలబెడతానని వార్నింగ్ కూడా ఇచ్చారు. ఆయన మాట్లాడిన మాటలు.. చేసిన హెచ్చరికలు ఇప్పుడు సోషల్ మీడియాలో సంచలనంగా మారాయి. ఉమ్మడి పాలమూరు జిల్లా ముదిరెడ్డిపల్లి శివారు ప్రాంతంలో అరబిందో ఫ్యాక్టరీ ఉంది. ఈ సంస్థ ఇక్కడ ఔషధాలు తయారుచేస్తోంది. ఈ ఔషధాల తయారీ అనంతరం వ్యర్థజలాలను సమీపంలో ఉన్న రైతుల పొలాలలోకి డంప్ చేస్తోంది. యాజమాన్యం వ్యవహార శైలిపై అక్కడి రైతులు ఎప్పటినుంచో ఆందోళన చేస్తున్నారు. కాలుష్య నియంత్రణ మండలికి అనేక పర్యాయాలు ఫిర్యాదు చేశారు. ఇందులో జడ్చర్ల ఎమ్మెల్యే అనిరుద్ రెడ్డి కూడా ఉన్నారు. ఆయన అనేక సందర్భాలలో కాలుష్య నియంత్రణ మండలి అధికారులకు ఫిర్యాదు చేశారు. అయినప్పటికీ చర్యలు శూన్యం. దీంతో ఆయనలో ఓపిక నశించింది. ఫలితంగా నేరుగా రంగంలోకి దిగాలని నిర్ణయించుకున్నారు. దీనికి సంబంధించి ఒక కీలక వీడియోను విడుదల చేశారు."నాకు ఓపిక నశించింది. రైతుల పొలాల్లోకి వ్యర్థజలాలను అరబిందో సంస్థ డంప్ చేస్తోంది. ఇది అక్కడి రైతుల పంట పొలాలను సర్వనాశనం చేస్తోంది. దీనివల్ల భూగర్భ జలాలు కలుషితమవుతున్నాయి. రైతుల పంట పొలాలలో పంటలు సరిగా పండడం లేదు. కాలుష్య నియంత్రణ మండలి అధికారులకు ఎన్ని సార్లు చెప్పినప్పటికీ ఉపయోగం లేకుండా పోయింది. ఓపిక నశించింది ఒక్కరోజులోనే అధికారులు చర్యలు తీసుకోవాలి. లేనిపక్షంలో ఆదివారం ఉదయం 11 గంటలకు స్వయంగా తాను వెళ్లి అరబిందో ఫ్యాక్టరీని తగలబెడతానని" అనిరుద్ రెడ్డి వార్నింగ్ ఇచ్చారు.జడ్చర్ల ఎమ్మెల్యే చేసిన వ్యాఖ్యలు తెలంగాణలో సంచలనంగా మారాయి. జడ్చర్ల ప్రాంతంలో అరవింద సంస్థ ఎప్పటినుంచో ఔషధాలు తయారు చేస్తోంది. ఈ ఔషధాల తయారీ వల్ల ఏర్పడిన వ్యర్థ జలాలను రైతుల పొలాల్లోకి డంప్ చేస్తోంది. దీనిపై అక్కడి రైతులు ఎప్పటినుంచో కాలుష్య నియంత్రణ మండలి అధికారులకు ఫిర్యాదు చేస్తున్నారు. అయితే అధికారులు ఇంతవరకు చర్యలు తీసుకున్న దాఖలాలు లేవు.

## టారిఫ్ ఎఫెక్ట్.. వేగంగా ఇండియా అడుగులు

న్యూయార్క్, సూర్యవాస్తవం, సెప్టెంబర్ 28: భారత్‌పై టారిఫ్‌లతో ఒకవైపు.. ఇంకోవైపు హెచ్?1బీ వీసాల చార్జీల పెంపుతో విరుచుకుపడుతున్న అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్‌కు ఇప్పటికే టాటా కంపెనీ బిగ్ షాక్ ఇచ్చింది. 40 వేల బిలియన డాలర్ల డీల్ రద్దు చేసుకుంది. తాజాగా రియలన్స్ సంస్థ కూడా ట్రంప్‌కు షార్ ఇవ్వబోతోంది. రిలయన్స్ కన్జూమర్ ప్రొడక్ట్స్ లిమిటెడ్ (ఆర్‌సీపీఎల్) భారతదేశంలో ఆహార ఉత్పత్తి రంగంలో భారీ పెట్టుబడులతో ముందడుగు వేస్తోంది. దేశవ్యాప్తంగా రూ.40 వేల కోట్లతో ఇంటిగ్రేటెడ్ ఫుడ్ మాన్యుఫాక్చరింగ్ యూనిట్లను ఏర్పాటు చేసేందుకు కేంద్ర ప్రభుత్వంతో ఒప్పందం కుదుర్చుకుంది. ఇవీ భారత్‌ను మాన్యుఫాక్చరింగ్ రంగంలో కీలకంగా మారనున్నాయి. యువతకు ఉపాధి పెంచడంతోపాటు ఎగుమతులకూ అవకాశం ఉంటుంది.ఆర్‌సీపీఎల్ కర్నూల్‌లో ఏర్పాటు చేయనున్న ఫుడ్ మాన్యుఫాక్చరింగ్ యూనిట్ రాష్ట్రంలో ఆహార పరిశ్రమను బలోపేతం చేయనుంది. స్థానిక రైతులకు, చిన్న వ్యాపారులకు కొత్త మార్కెట్ అవకాశాలను అందించనుంది. ఈ యూనిట్ ద్వారా వ్యవసాయ ఉత్పత్తుల సమీకరణ, ప్రాసెసింగ్, ప్యాకేజింగ్ వంటి అనేక రంగాల్లో ఉపాధి కల్పన జరుగుతుంది. అంతేకాకుండా, రిలయన్స్ యొక్క ఈ పెట్టుబడి స్థానిక ఆర్థిక వ్యవస్థను ఉత్తేజపరిచే అవకాశం ఉంది.రిలయన్స్‌తోపాటు, ఎల్‌ఎంజీ, హిందుస్థాన్ కోకకోలా బెవరేజెస్, కంధారి గ్రూప్‌లు కూడా ఆంధ్రప్రదేశ్‌తో సహా తొమ్మిది రాష్ట్రాల్లో రూ.27,760 కోట్ల పెట్టుబడులు పెట్టనున్నాయి. ఈ సంయుక్త పెట్టుబడులు రాష్ట్రంలో ఆహార, పానీయరంగాల్లో మరింత వృద్ధిని సాధించే అవకాశం ఉంది. ఈ ప్రాజెక్టుల ద్వారా ఆంధ్రప్రదేశ్ ఆహార పరిశ్రమలో ఒక కీలక కేంద్రంగా మారే సామర్థ్యం కనిపిస్తోంది.రిలయన్స్, ఇతర సంస్థల పెట్టుబడులు దేశ ఆర్థిక వృద్ధికి దోహదపడనున్నాయి. ఆంధ్రప్రదేశ్‌లో ఆర్థిక వృద్ధికి బలమైన పునాది వేయనున్నాయి. కర్నూల్‌లో రిలయన్స్ యూనిట్ ఏర్పాటు వల్ల స్థానికంగా వేల సంఖ్యలో ఉపాధి అవకాశాలు సృష్టించబడతాయి. అదనంగా, ఈ ప్రాజెక్టులు రైతుల ఆదాయాన్ని పెంచడం, స్థానిక ఉత్పత్తులకు జాతీయ, అంతర్జాతీయ మార్కెట్‌లలో గుర్తింపును తెచ్చిపెట్టడం వంటి ప్రయోజనాలను అందించనున్నాయి.మొత్తంగా ట్రంప్ ఆడుతున్న టారిఫ్ నాటకంలో భారత్ నిలబడేలా మోడీ ప్లాన్ చేస్తున్నాడు. దానికి అంబానీ కూడా పెట్టుబడులతో ముందుకొస్తున్నాడు. అమెరికా ఫుడ్ మ్యానూఫ్యాక్చరింగ్ కు చెక్ పెట్టేలా ఇండియాలోనే ఆ యూనిట్లను నెలకొల్పి మన వస్తువులను మనమే అమ్ముకొని అమెరికా వస్తువులకు చెక్ పెట్టి భారత ఆర్థికాభివృద్ధిని పడకుండా చూడడం.. నిలబెట్టడమే లక్ష్యంగా ముందుకు సాగుతున్నారు.

# కాకాణిలో కొత్త జోష్



నెల్లూరు, సూర్యవాస్తవం, సెప్టెంబర్ 28: తెలుగు రాష్ట్రాల్లో రాజకీయాలన్నీ ఒక ఎత్తు అయితే.. నెల్లూరు జిల్లా రాజకీయాలు మరొక ఎత్తుగా ఉంటాయి. ఇక్కడ ఎప్పుడూ ఏదో ఒక అంశం హాట్ టాపిక్ గా మారుతూనే ఉంటుంది. ఒక్కో రోజు ఒక్కో వివాదం తెరపైకి వచ్చి రాజకీయ చర్చకు దారితీస్తూ ఉంటుంది. అలాంటి జిల్లాలో ప్రస్తుతం మాజీ మంత్రి కాకాణి గోవర్ధన్ రెడ్డి వ్యవహారం సరికొత్తగా మారింది. జైలుకెళ్ళి వచ్చాక ఆయనలో కొత్త జోష్ కనిపిస్తోంది. వైసీపీ ఏర్పడ్డాక జగన్మోహన్ రెడ్డితో కలిసి కొనసాగుతున్న వారిలో కాకాణి గోవర్ధన్ రెడ్డి కూడా ఒకరు. ఆనం కుటుంబానికి సన్నిహితంగా ఉండే కాకాణి, జిల్లా పరిషత్ చైర్మన్ గా నెల్లూరులో మంచి పేరే తెచ్చుకున్నారు. ఒక దశలో ఆనం కుటుంబానికి కాకాణికి మధ్య మనస్పర్ధలు ఏర్పడ్డాయి. ఆ సమయంలోనే ఆయన వైసీపీ గూటికి చేరారు. వైసిపి నెల్లూరు జిల్లా కన్వీనర్ గా ఎక్కువ కాలం పని చేస్తూ పార్టీని భుజ స్కందాలపై వేసుకున్నారు. జగన్మోహన్ రెడ్డికి ఉన్న ముఖ్య అనుచరుల్లో కాకాణి గోవర్ధన్ రెడ్డి కూడా ఒకరు. 2014, 19లో సర్వేపల్లి నుంచి వరుస విజయాలు. 2014లో, 2019లో రెండుసార్లు సర్వేపల్లి నియోజకవర్గం నుంచి ఎమ్మెల్యేగా గెలుపొందారు కాకాణి. 2019లో వైసీపీ అధికారంలోకి వచ్చాక మంత్రివర్గ విస్తరణలో కాకాణి గోవర్ధన్ రెడ్డికి మంత్రిగా అవకాశం ఇచ్చారు నాటి సీఎం జగన్. మంత్రిగా కాకాణి బాధ్యతలు తీసుకున్న తర్వాత అంతకుముందు కంటే ఎక్కువ బాబు. లోకేష్, పవన్ పై తీవ్ర స్థాయిలో విరుచుకుపడ్డారు. ప్రత్యేకించి సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి పై లెక్క లేనన్ని కామెంట్స్ చేశారు. కూటమి ప్రభుత్వం వచ్చాక కాకాణి అవినీతి వెలుగులోకి. 2024 ఎన్నికల్లో వైసిపి ప్రభుత్వం కుప్ప కూలింది. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక గత ప్రభుత్వ అవినీతిపై దృష్టి సారించారు. అందులో భాగంగా వరదాపురం వైట్ క్వార్ట్జ్ కేసులో కాకాణి గోవర్ధన్ రెడ్డి పాత్రపై ఆరా తీశారు. కేసులు నమోదు చేశారు. ఈ కేసులో నెల్లూరు సెంట్రల్ జైల్లో రిమాండ్ కి వెళ్లారు కాకాణి. గతంలో ఉన్న 8 కేసుల్లో విచారణ చేపట్టి వాటిల్లోనూ రిమాండ్లు విధిస్తూ వచ్చారు. ఏకంగా 86 రోజులపాటు నెల్లూరు సెంట్రల్ జైల్లో కాకాణి గోవర్ధన్ రెడ్డి రిమాండ్ ఖైదిగా ఉన్నారు. ఇటీవల ఆయనకు అన్ని కేసుల్లోనూ వరుసగా ఊరట లభించి బెయిల్ ఇచ్చింది హైకోర్టు. మీడియాతో మాట్లాడొద్దు, నెల్లూరుకు రావద్దన్న షరతులు. వివిధ కేసుల్లో పిటి వారెంట్లు ఇచ్చిన సమయంలో విచారణ నిమిత్తం ఆయన జైలు నుంచి బయటికి వచ్చిన ప్రతి సందర్భంలోనూ చిరునవ్వు నవ్వుతూ తనకోసం వచ్చిన నాయకులకు, చేతులు ఊపుతూ వెళ్లేవారు కాకాణి. ఈ క్రమంలో హైకోర్టు బెయిల్ ఇచ్చాక కొన్ని షరతులు విధించింది. కేసుల గురించి మీడియా ఎదుట మాట్లాడకూడదని, నెల్లూరు జిల్లాలో అడుగు పెట్టకూడదని, ప్రతి ఆదివారం విచారణాధికారి ఎదుట హాజరుకావాలని ఆదేశాలు ఇచ్చింది. దీంతో జైలు నుంచి విడుదలైన వెంటనే కాకాణి తాడేపల్లికి వెళ్లిపోయారు. అయితే అంతకుముందు జైలు వద్ద మీడియాతో గట్టిగానే మాట్లాడారు. పలు కేసులు గురించి కూడా ప్రస్తావించారు. ఇక అక్కడి నుంచి అమరావతికి వెళ్లాక హైకోర్టు ఇచ్చిన షరతులపై తిరిగి కోర్టులో పిల్ వేయగా నెల్లూరు జిల్లాలో అడుగుపెట్టకూడదనే నిబంధన పై స్టే విధించింది కోర్టు.. మాజీ ఎమ్మెల్యే సతీమణికి పరామర్శ. తిరిగి నెల్లూరుకు వచ్చిన కాకాణి మొదట కావలి నియోజకవర్గం వెళ్లారు. అక్కడి మాజీ ఎమ్మెల్యే రామిరెడ్డి ప్రతాప్ రెడ్డి పై వివిధ కేసులు నమోదైన నేపథ్యంలో ఆయన సతీమణి ఆదిలక్ష్మిని పరామర్శించారు. స్థానిక నాయకులతో కలిసి మీడియాతో మాట్లాడారు. కూటమి ప్రభుత్వం అక్రమ కేసులు పెడుతోందని, ప్రతి అధికారినీ గుర్తించుకుంటామని, ఖచ్చితంగా తమ ప్రభుత్వం 2029 లో వస్తుందని అన్నారు. తాము పవర్ లోకి వచ్చాక అందరి కథలూ తెలుస్తామంటూ హెచ్చరికలు జారీ చేశారు. తర్వాత నెల్లూరు లోని తన నివాసానికి వచ్చిన కాకాణిని జిల్లాకి చెందిన వైసిపి నేతలు వరుసగా కలిశారు. మాజీ మంత్రి అనిల్ తో పాటు ఎమ్మెల్సీ పర్వత రెడ్డి చంద్రశేఖర్ రెడ్డి వంటి ముఖ్య నేతలు కాకాణితో భేటీ అయ్యారు. భవిష్యత్తు కార్యాచరణ, జిల్లాలో వైసీపీని ముందుకు తీసుకెళ్లడం తదితర అంశాలపై కాకాణితో చర్చించారు. ఆ తర్వాత తిరిగి మళ్లీ మీడియాతో మాట్లాడిన కాకాణిలో నూతన ఉత్సాహం కనిపించింది. పక్క రోజు తన కుమార్తె పూజిత రెడ్డి, ఎమ్మెల్సీ చంద్రశేఖర్ రెడ్డితో కలిసి మాజీ సీఎం జగన్ తో తాడేపల్లిలో భేటీ అయ్యారు. తాజాగా స్పీకర్ అయ్యన్న పాత్రుడు పోలీసుల పట్ల అనుచిత వ్యాఖ్యలు చేసారని, ఆయనపై చర్యలు తీసుకోవాలంటూ నెల్లూరు వేదయపాలెం పోలీస్ స్టేషన్లో జిల్లాకు చెందిన వైసీపీ ముఖ్య నేతలు తో కలిసి ఫిర్యాదు చేశారు. ప్రస్తుతం కాకాణి గోవర్ధన్ రెడ్డి వైసీపీ లో రాష్ట్ర నాయకత్వంలో కీలక నేతగా మారాలని ప్రయత్నం చేస్తున్నారనేది జిల్లా వ్యాప్తంగా జోరుగా జరుగుతోన్న చర్చ. ఇప్పటికే కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక వల్లభనేని వంశీతోపాటు అనేకమంది వైసీపీ నేతలు జైలుకి వెళ్లి వచ్చారు. జైలుకెళ్ళి వచ్చాక ఆ నేతలు దాదాపు సైలెంట్ అయ్యారు. కాకాణి మాత్రం నూతనోత్సాహం ప్రదర్శిస్తూ కార్యకర్తల్లో కొత్త జోష్ నింపాలని చూస్తున్నారు. ఈ క్రమంలో తన జిల్లా అధ్యక్ష బాధ్యతను తిరిగి స్వీకరిస్తూ పార్టీ బలోపేతానికి కార్యచరణ రచిస్తున్నారు. అలానే తన కుమార్తె పూజిత రెడ్డికి ఇప్పటికే మహిళా భాగంకి సంబంధించి రాష్ట్ర పదవి వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీలో దక్కింది. ఈ నేపద్యంలో తన భవిష్యత్తు రాజకీయ కార్యాచరణ పై కూడా కాకాణి గోవర్ధన్ రెడ్డి ప్రత్యేక దృష్టి పెట్టారట. మొత్తానికి జైలుకెళ్ళి వచ్చాక కాకాణిలో కొత్త జోష్ వచ్చిందని నెల్లూరు వైసీపీ వర్గాలు జోరుగా చర్చించుకుంటున్నాయి. మరి ఈ జోష్ ఇలానే కొనసాగుతుందా కాకాణి భవిష్యత్తు రాజకీయ కార్యాచరణ ఏంటి..? తెలుసుకోవాలంటే కొద్దిరోజులు వేచి చూడాల్సిందే

# ప్రభుత్వం చేతిలోకి మెట్రో.. లాభామా.. నష్టమా..?

హైదరాబాద్, సూర్యవాస్తవం, సెప్టెంబర్ 28: భారత రాష్ట్ర సమితి కొద్ది రోజులుగా చేస్తున్న ప్రచారమే నిజమైంది. హైదరాబాద్ మెట్రో మొదటి దశ ప్రాజెక్టు నుంచి ఎల్ అండ్ టి సంస్థ తప్పుకుంది. ఈ విషయాన్ని అధికారికంగా ప్రకటించింది. ఎల్ అండ్ టి సంస్థ సిఎండి, ప్రభుత్వ మధ్య అంగీకారం కుదిరింది. తద్వారా మెట్రో మొదటి దశ ప్రాజెక్టును రాష్ట్ర ప్రభుత్వం కొనుగోలు చేయడానికి రంగం సిద్ధమైంది. ఎల్ అండ్ టి కి ప్రస్తుతం 13వేల కోట్ల అప్పు ఉంది. ఈ అప్పును తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం టేక్ ఓవర్ చేయనుంది. అంతేకాదు ఎల్ అండ్ టి కి తెలంగాణ ప్రభుత్వం ఏకంగా 2,100 కోట్లు నగదు చెల్లించనుంది..హైదరాబాద్ మెట్రో దశను ప్రభుత్వ, ప్రైవేట్ భాగస్వామ్యంతో ?22 వేల కోట్లతో నిర్మించారు. మెట్రో నిర్మాణం నేపథ్యంలో ప్రభుత్వం కొన్ని ఆస్తులను ఎల్ అండ్ టి సంస్థకు కేటాయించింది. అయితే మొదటి నుంచి కూడా మెట్రో నిర్వహణ విషయంలో ఎల్ అండ్ టి సంస్థ అసంతృప్తిగా ఉంది. అనుకున్న స్థాయిలో టికెట్ల రేట్లు పెంచడానికి ప్రభుత్వం ఒప్పుకోకపోవడం.. ఇతర ఖర్చులు పెరిగిపోవడంతో ఎల్ అండ్ టీ సంస్థ ప్రారంభం నుంచి కాస్త ఇబ్బందిగానే వ్యవహరించింది. ఇటీవలి కాలంలో మెట్రో రెండో దశను నిర్మించడానికి ప్రభుత్వం నేరుగా ముందుకు రావడంతో ఎల్ అండ్ టీ లో అసహనం మరింత పెరిగిపోయింది. దీంతో మొదటి దశ నుంచి తప్పుకోవడానికి తాము సుముఖంగా ఉన్నట్టు ప్రభుత్వానికి తెలియజేసింది. దీంతో ప్రభుత్వం కూడా ఎల్ అండ్ టీ సంస్థ నిర్ణయానికి అంగీకారం తెలిపింది. ప్రభుత్వం తీసుకున్న నిర్ణయం కాంగ్రెస్ పార్టీ వర్గాల్లో హర్షాన్ని నింపుతుండగా.. గులాబీ నేతలు మాత్రం మండి పడుతున్నారు. రాజకీయంగా ఈ విమర్శల సంగతి ఎలా ఉన్నప్పటికీ.. మెట్రో ను ప్రభుత్వం శ్రద్ధ చేసుకోవడం పట్ల రకరకాల అభిప్రాయాలు వ్యక్తమవుతున్నాయి. ఎందుకంటే మన దేశంలో మెట్రో కొన్ని నగరాలలో మాత్రమే లాభదాయకంగా ఉంది. మిగతా ప్రాంతాలలో నష్టాలలోనే ఉంది. అందువల్లే ప్రభుత్వం దీనిని సొంతం చేసుకోవడం వల్ల రకరకాల అభిప్రాయాలు వ్యక్తమవుతున్నాయి.. ఇప్పటికే తెలంగాణ ప్రభుత్వం ఆర్థికంగా తీవ్ర ఇబ్బందుల్లో ఉంది. ఇలాంటి స్థితిలో మెట్రోను సొంతం చేసుకోవడం.. ఆస్థాయిలో డబ్బులు చెల్లించడం సాధ్యమేనా అనే అనుమానాలు కలుగుతున్నాయి. ఎల్ అండ్ టి సంస్థ వల్ల కానప్పుడు.. ప్రభుత్వమాత్రం ఎలా లాభదాయకంగా మారుతుందనేది చూడాల్సి ఉంది. మరోవైపు ఆస్తుల నిర్వహణ ప్రభుత్వం చేతికి వస్తే పరిస్థితి మారుతుందని నిపుణులు అంచనా వేస్తున్నారు. ఒకవేళ అదే గనుక జరిగితే రేవంత్ తీసుకునే నిర్ణయం గేమ్ చేజర్ అవుతుందని విశ్లేషకులు అంటున్నారు.. ప్రభుత్వం చేతికి మెట్రో వచ్చిన తర్వాత చార్జీలు పెంచుతారా? ఇంకా ఏమైనా అదనపు ఆదాయ మార్గాలు అన్వేషిస్తారా? లేక సొంతం చేసుకున్న ఆస్తులను విక్రయిస్తారా? ఈ ప్రశ్నలకు త్వరలోనే సమాధానం లభించనుంది.. మరోవైపు మెట్రో రెండవ దశకు కేంద్రం అంతగా ఆసక్తి చూపించని స్థితిలో నిధులు లభ్యత ఎలా సాధ్యమనే ప్రశ్నలు వ్యక్తమవుతున్నాయి.

**రాజకీయాలు షురూ**

తెలంగాణ రాజకీయాలు ఇప్పుడు హైదరాబాద్ మెట్రో చుట్టూ తిరుగుతున్నాయి. హైదరాబాద్ మెట్రో నిర్వహణ నుంచి ఎల్ అండ్ టీ కంపెనీ పక్కకు తప్పుకుంది. ఆ కంపెనీ అప్పులతో పాటు.. కొంత మేర నగదును ఇవ్వడానికి తెలంగాణ ప్రభుత్వం ఒప్పుకుంది. తెలంగాణ ప్రభుత్వం, ఎల్అండ్‌టి సంస్థల మధ్య అంగీకార పత్రాలు కూడా మార్పిడి అయ్యాయి. అతి త్వరలో హైదరాబాద్ మెట్రో తెలంగాణప్రభుత్వం చేతిలోకి రానుంది. అంతేకాదు మెట్రో రెండవ దశ నిర్మాణ పనులు కూడా పూర్తిగా తెలంగాణ ప్రభుత్వం చేపడుతుంది. హైదరాబాద్ మెట్రోను తెలంగాణ ప్రభుత్వం పూర్తిగా దక్కించుకోవడం పట్ల కాంగ్రెస్ పార్టీ నాయకులు హర్ష వ్యక్తం చేస్తుంటే.. గులాబీ పార్టీ నాయకులు మాత్రం విమర్శిస్తున్నారు. గులాబీ పార్టీ కార్య నిర్వాహక అధ్యక్షుడు కేటీఆర్ శుక్రవారం విలేకరుల సమావేశం నిర్వహించారు. హైదరాబాద్ మెట్రో గురించి.. ఎల్ అండ్ టి పక్కకు తప్పుకోవడం గురించి సంచలన వ్యాఖ్యలు చేశారు. " శంషాబాద్ విమానాశ్రయం వరకు మెట్రోను కొనసాగించా లని ఎల్ అండ్ టీ కోరినప్పటికీ ముఖ్యమంత్రి రేవంత్ ఒప్పుకోలేదు. అప్పటినుంచి వారి మధ్య గొడవ మొదలైంది. రేవంత్ వైఖరి వల్ల ఎల్ అండ్ టి సంస్థ వెళ్ళి పోతోంది. మేడిగడ్డకు ఉచితంగా మరమ్మతు చేయడానికి ఎల్ అండ్ టీ ఒప్పుకుంది. అలా మరమ్మతు చేస్తే మేడిగడ్డ బాగుపడుతుంది. అది ముఖ్యమంత్రికి ఇష్టం లేదు. అందువల్లే ఎల్ అండ్ టీ సంస్థను బయటికి పంపించారు. ఇందులో రేవంత్ ప్రభుత్వం సాధించిన విజయం ఏమీ లేదని" కేటీఆర్ ఆరోపించారు.హైదరాబాదులో మెట్రో కు 250 ఎకరాల భూములు ఉన్నాయి. ఈ భూములకు మార్కెట్లో విపరీతంగా విలువ ఉంది. కాంగ్రెస్ నేతల కన్ను ఈ భూముల మీద పడిందని.. అందువల్లే మెట్రో నుంచి ఎల్ అండ్ టీ ని తప్పించేలా కాంగ్రెస్ నేతలు కుట్ర పన్నారని కేటీఆర్ ఆరోపించారు.. తెలంగాణ ప్రభుత్వం మెట్రోను తీసుకోవడం పట్ల కేంద్రం విచారణ జరిపించాలని కేటీఆర్ డిమాండ్ చేశారు. కేటీఆర్ చేసిన వ్యాఖ్యలు తెలంగాణ రాజకీయాలలో సంచలనం సృష్టించాయి. దీనిపై కాంగ్రెస్ పార్టీ నాయకులు ఇంతవరకు స్పందించలేదు. మెట్రోను తెలంగాణ ప్రభుత్వం సొంతం చేసుకోవడం పట్ల ఇప్పటికే కాంగ్రెస్ నేతలు సంబరాలు జరుపుకుంటున్నారు.





ా=×చీజుణ ాచీణ ాఖదీ×ూఎజుణ ాఔచీజుణ దీ మీాఞూా ×=ాూాణ దీూ×+, ాచీ దీజు౯ూాఖీ ాఖీ ×=ా ాఖదీ×జుాూ×ూచీ , 13-2-819-2 =ూవీదీూఔ =జుా×ణజుచీజజు , =జ దీఖూ ాూాచీణ =ూాణ, ా=×చీ×ూాూా చీూాఞూ=,
ాచీూాచీూాఖ=ూవీ, ాచీణఎ=ూా=ూణజుూఎ-515001, ఞూ×చీ : 37ూాజీఖీ15233చీ[, జజుా: 7672042522.ఎ×జీ. ాణణ=జుూా : ాఎజుజుూాూా ాూా=వీజుచీ,
ఎఖీ2 ణ= చీూ : 30-2-15/×జు ఎ×జీూాఔూణాూ-10, జుణ×ూా= : వీ.×=ూాూాణ దీూా×+, జజుూా : 918500425222 (ఖీూఖచీణజు= -చీ:ూా=×ఖీ ాూా× )